andhrajyothy.com

ఆంధ్రజ్యోతి



నిజామాబాద్ జిల్లా వార్తలు

5

ఆదివారం 14 సెప్టెంబరు 2025

నిజాం సాగర్‌కు కొనసాగుతున్న వరద 7



ఐశ్వర్య వచ్చిందోచ్!

నగరంలో సినీ నటి ఫేమ్ ఐశ్వర్య రాజేష్ సందడి చేసింది. ఓ ప్రైవేటు కార్యక్రమానికి వచ్చిన ఆమె అభిమానులకు అభివాదం తెలుపుతూ 'సంక్రాంతికి వస్తున్నాం' సినిమా పాటపై నృత్యం చేసి అలరించింది.

.... వివరాలు 8లో

- ప్రాణాలు కోల్పోతున్న పిల్లలు, యువకులు
- 25 ఏళ్ల నుంచి 40 వయస్కులే అధికం
- జిల్లాలో వరుసగా రోజుకో ఘటన
- మానసిక ఒత్తిడి, నిద్ర లేమి కారణం
- కొంప ముంచుతున్న ఆహారపు అలవాట్లు
- జీవనశైలిలో మార్పు చేసుకోవాలంటున్న వైద్యులు

హార్ట్ ఎటాక్

లయ తప్పుతున్న గుండె

సండే స్పెషల్ SUNDAY SPECIAL



పెద్ద వయస్సులో ఉన్న వారికి వచ్చే ఆకస్మిక గుండె నొప్పులు ప్రస్తుతం చిన్న పిల్లలకు రావడం ఆందోళన కలిగిస్తోంది. 25 ఏళ్ల నుంచి 40 ఏళ్ల మధ్యవారికి గుండెపోటు కేసులు పెరుగుతూ పోతున్నాయి. దీనికి ఆహారపు అలవాట్లే ముఖ్య కారణంగా తెలుస్తోంది. మానసిక ఒత్తిళ్లు, నిద్ర లేకపోవడం, కొలెస్ట్రాలు పెరగడం, ఉబకాయం, ఆల్కాహాల్, స్మోకింగ్, ఇతరత్ర కారణాలు చిన్నవయస్సులోనే గుండెపోటు వచ్చేందుకు కారణాలుగా వైద్యులు చెబుతున్నారు.

నిజామాబాద్, సెప్టెంబరు13 (ఆంధ్రజ్యోతి ప్రతినిధి): రెండు రోజుల క్రితం హన్మకొండలో 10వ తరగతి విద్యార్థి జయంత్‌వర్ధన్ పాఠశాల ప్రాంగణంలో స్నేహితులతో మాట్లాడుతూ కుప్పకూలిపోవడానికి గుండెపోటు కారణమని వైద్యులు నిర్ధారించారు. కొన్నిరోజుల క్రితం కామారెడ్డిలో 14ఏళ్ల విద్యార్థిని గుండెపోటుతో మృతిచెందింది. హైదరాబాద్‌లోని ఉప్పల్ బగాయత్ ప్రాంతంలో 26ఏళ్ల యువకుడు బ్యాడ్మింటన్ కోర్టులో ఆకస్మికంగా కుప్పకూలాడు. నిజామాబాద్ జిల్లాలోనూ గత రెండు రోజులుగా వరుసగా గుండెపోటుతో ఓ జర్నలిస్ట్, న్యాయవాది నిల్చున్న చోటే గుండెపోటుకు గురై మృతిచెందిన ఘటనలు చోటుచేసుకున్నాయి. ఇలా దేశవ్యాప్తంగా వందలాది మంది ఆకస్మిక గుండెపోటుతో ప్రాణాలు కోల్పోతున్నా (మిగతా 8వ పేజీలో)

మానసిక ఒత్తిళ్లే కారణం



• సందీప్‌రావు, హృదయ వ్యాధి నిపుణుడు

చిన్న వయస్సులోనే గుండెపోటుకు గురికావడం చిన్నపిల్లలలో అయితే అది ఖచ్చితంగా మానసిక ఒత్తిడే. నిద్రలేమి, ఆహారపు అలవాట్లు కారణంగా భావించొచ్చు. కొలెస్ట్రాల్ పెరగడం, ఉబకాయం, మద్యపానం, దూమపానం కూడా కారణాలు. జంక్ ఫుడ్, ఫ్రై పదార్థాలు తినడంతో వచ్చే అవకాశం ఉంది.

ఆహార అలవాట్లు మార్చుకోవాలి



• అఖిల, డైటీషియన్

ఆహార అలవాట్లు మార్చుకోవడంతో గుండెపోటు నుంచి తప్పించుకోవచ్చు. ఆయిల్ ఫుడ్‌ను అవైడ్ చేయాలి. జంక్ ఫుడ్ తినొద్దు. మైదాతో పదార్థాలకు దూరంగా ఉండాలి. డ్రై ఫ్రూట్స్, తాజా పండ్లు తినడం చాలా మంచిది. వాల్‌నట్స్, సన్‌ఫ్లవర్, ఫ్లోక్ సీడ్స్ తీసుకోవాలి. సమయానికి ఆహారం తీసుకోవాలి.



కక్షిదారులకు పత్రాలు అందజేస్తున్న జిల్లా న్యాయాధికారి

లోక్‌అదాలత్ విజయవంతం

- జిల్లావ్యాప్తంగా 18 బేంచ్‌ల ఏర్పాటు
- 26వేలకుపైగా కేసులు రాజీ : జిల్లా న్యాయ అధికారి జీవీఎస్ భరతలక్ష్మి

నిజామాబాద్ లీగల్, సెప్టంబరు 13 (ఆంధ్రజ్యోతి): జాతీయ లోక్ అదాలత్ జిల్లాలో విజయవంతమైందని జిల్లా న్యాయాధికారి, జిల్లాన్యాయసేవా అధికార సంస్థ చైర్‌పర్సన్ జీవీఎస్ భరతలక్ష్మి అన్నారు. 3వ జాతీయ లోక్ అదాలత్‌ను జిల్లావ్యాప్తంగా శనివారం నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా న్యాయాధికారి, జిల్లా న్యాయసేవా అధికారసంస్థ చైర్‌పర్సన్ జీవీఎస్ భరతలక్ష్మి పాల్గొని మాట్లాడారు. కక్షిదారుల్లో చాలావరకు లోక్‌అదాలత్‌పై అవగాహన పెరిగిందని, దానికి సోషల్ మీడియా ఒక కారణమన్నారు. సుమారు ప్రమాదబీమా, చెక్‌బోన్స్, రాజీకి వచ్చే సివిల్, క్రిమినల్ కేసులను పరిష్కరించామని తెలిపారు. జిల్లావ్యాప్తంగా 26వేలకు పైగా కేసులు రాజీకి వచ్చినట్లు తెలిపారు. ఆయా కేసుల్లో కక్షిదారులకు నష్టపరిహారం కింద రూ.9కోట్లను చెక్కుల రూపంలో అందజేశారు. అనంతరం అదనపు జిల్లాన్యాయాధికారి హరిష, ఏసీపీ రాజా వెంకట్ రాంరెడ్డి మాట్లాడారు. లోక్‌అదాలత్ రాజీకి బీమా కంపెనీ న్యాయవాదులు, కక్షిదారులతో రాజీ కుదిరిస్తూ సమన్యాయానికి పాటుపడుతున్నామన్నారు. అనంతరం రాష్ట్ర బార్ కౌన్సిల్ సభ్యులు రాజేందర్‌రెడ్డి, బార్ అధ్యక్షుడు మామిళ్లసాయిరెడ్డి మాట్లాడారు. సీనియర్ సివిల్ న్యాయాధికారి, న్యాయసేవా సంస్థ కార్యదర్శి ఉదయ భాస్కర్‌రావు మాట్లాడారు. జిల్లావ్యాప్తంగా మొత్తం 18 బెంచ్‌లను ఏర్పాటు చేశామన్నారు. కార్యక్రమంలో జూనియర్ సివిల్ న్యాయాధికారులు, న్యాయవాదులు అల్గోట్ రవీందర్, మానిక్‌రాజు, ఝన్సిరాణి, తదితరులున్నారు.

ఆర్మూర్‌టౌన్: పట్టణంలోని కోర్టు ప్రాంగణంలో మండల లీగల్ సర్వీస్ చైర్‌పర్సన్, సీనియర్ సివిల్ న్యాయాధికారి శ్రీదేవి అధ్యక్షతన లోక్‌అదాలత్‌లో పలు కేసులను పరిష్కరించారు. సివిల్, క్రైం కేసులతోపాటు బ్యాంక్‌లకు సంబంతిటంచిన కేసులను 2739 కేసులను పరిష్కరించారు. కార్యక్రమంలో జూనియర్ ప్రిన్సిపాల్ సివిల్ సరళా రాణి, అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి భవ్యశ్రీ, అడిషనల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ రామకృష్ణ, సెకంట్ క్లాస్ మెజిస్ట్రేట్ గట్టు గంగాధర్, సీఐ సత్యనారాయణ గౌడ్, బార్ అసోసియేషన్ అధ్యక్షుడు జక్కుల శ్రీధర్, న్యాయవాదులు, బ్యాంక్‌అధికారులున్నారు.

బోధన్: శనివారం బోధన్ కోర్టు ప్రాంగణంలో మెగా జాతీయ లోక్ అదాలత్ కార్యక్రమాన్ని నిర్వహించారు. బోధన్ కోర్టులోని వివిధ విభాగాలలో 1573 కేసులు పరిష్కారం అయ్యాయని 5వ అదనపు ఇన్‌చార్జి జిల్లా న్యాయమూర్తి శ్రీనివాస్ తెలిపారు. 11,84,330 రూపాయలు జరిమాన రూపంలో ప్రభుత్వ ఖాజానాలో జమ చేయబడ్డాయని వివరించారు. కార్యక్రమంలో వివిధ విభాగాల న్యాయమూర్తులు కాంచన రెడ్డి, పూజిత, సాయి శివ, శేషతల్ప సాయి, సభ్యులు మధుసింగ్, తదితరులు పాల్గొన్నారు.

- ఆత్మాహుతికి సిద్ధమైన యువకుడు
- ఢిల్లీ పోలీసుల విచారణలో సంచలన విషయాలు
- ఇద్దరు నేతలను చంపేందుకు కుట్ర
- ఆయుధాలు, మందుగుండు సామగ్రిని తయారు చేయడం నేర్చుకున్న బోధన్ యువకుడు యమన్



విచ్ఛిన్నకర శక్తులతో
ఉగ్ర కౌగిలి

నిజామాబాద్,సెప్టెంబరు13 (ఆంధ్రజ్యోతి ప్రతినిధి): దేశంలో ఓ వర్గానికి సంబంధించిన సామ్రాజ్యాన్ని స్థాపనే లక్ష్యంగా అందుకోసం ఆత్మాహుతికి సైతం సిద్ధమని బోధన్‌కు చెందిన యమన్‌తోపాటు ఢిల్లీ స్పెషల్ సెల్ పోలీసులు అరెస్టుచేసిన ఐదు గురు అనుమానితుల లక్ష్యంగా ఉన్నట్లు పోలీసుల విచారణలో తేలింది. జార్ఖండ్‌లో ఉగ్రవాద శిబిరాన్ని ఏర్పాటు చేసేందుకు డానిష్ ప్రయత్నించగా ఢిల్లీ స్పెషల్‌సెల్ పోలీసులు అతన్ని అరెస్టు చేయగా అతడు ఇచ్చిన సమాచారం మేరకు బోధన్ యువకుడు యమన్‌ను సైతం కస్టడిలోకి తీసుకొని విచారించగా అనేక సంచలన విషయాలు బయటపడ్డాయి. దేశంలో ఇద్దరు రాజకీయ నేతలను చంపేందుకు ఈ గ్యాంగ్ కుట్ర పన్నినట్లు తెలుస్తోంది. ఎలాంటి త్యాగాలకైనా సిద్ధపడే ఐదుగురు ఈ గ్యాంగ్‌లో చేరినట్లు పోలీసుల విచారణలో తేలింది. అవసరమైతే ఆత్మాహుతి చేసుకోవడానికైనా సిద్ధమయ్యారు.

నగరాలే కేంద్రంగా..

ఢిల్లీ, రాంచీ, థానే, నిజామాబా ద్, రాజ్‌ఘడ్‌లలో ఉగ్రవాద కార్యకలాపాలు చేరడానికి ప్రణాళికలు సిద్ధం చేసినట్లు విచారణలో వెల్లడైంది. గన్‌పౌడర్ తయారీతోపాటు ఐఈడీ బాంబుల తయారీలో వీరు శిక్షణ పొందినట్లు తెలుస్తోంది. వీరికి హవాలా చానల్స్ ద్వారా నిధులు అందినట్లు ఢిల్లీ పోలీసుల విచారణలో తేలింది. ఆన్‌లైన్ ద్వారా రసాయన పదార్థాలు సేకరించినట్లు తెలుస్తోంది. బోధన్‌కు చెందిన యమన్ ఆయుధాలు, మందుగుండు సామగ్రి తయారీకి సంబంధించిన ప్రయోగాలలో తన ప్రమేయాన్ని ఒప్పుకున్నట్లు పోలీసులు వెల్లడించారు. బీఫార్మసీ చదువుతున్న యమన్‌కు రసాయనాల విషయంలో అవగాహన ఉండటంతో అతన్ని మందుగుండు సామగ్రి తయారీలో నిష్ణాతున్ని చేసేందుకు శిక్షణ ఇచ్చినట్లు తెలుస్తోంది. పాకిస్తాన్‌కు చెందిన రెహాన్ అనే హ్యాండ్లర్ నుంచి డానిష్‌కు వచ్చిన సంకేతాలతో అతను దేశవ్యాప్తంగా నలుగురు (మిగతా 8వ పేజీలో)

ఎక్సైజ్ శాఖలో బదిలీల
జాబితా పంపండి

- అధికారులకు రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాలు

సుభాష్‌నగర్, సెప్టెంబరు 13 (ఆంధ్రజ్యోతి): ఎక్సైజ్ శాఖలో బదిలీల కోసం రాష్ట్ర ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్ ఇవ్వడంతో జాబితాను సిద్ధం చేసి పంపాలని జిల్లా అధికారులకు సర్కారు ఆదేశాలు జారీ చేసింది. బదిలీ ప్రక్రియలో రెండేళ్ల పైబడి ఉన్న ఎస్సైలను మొదలుకొని సీఐ, ఆపైన ఉన్నతాధికారుల జాబితాను సిద్ధం చేసి పంపాలని కోరింది. గత కొన్నేళ్లుగా ఎక్సైజ్ శాఖలో బదిలీలు చేపట్టకపోవడంతో ఉద్యోగులంతా బదిలీల కోసం వేచిచూస్తున్నారు. రాష్ట్ర ప్రభుత్వం గత కొన్ని రోజుల క్రితం బదిలీలు చేసుకోవచ్చని ఆదేశాలు జారీచేయడంతో ఉద్యోగులు హర్షవ్యక్తం చేస్తున్నారు. చాలా రోజులుగా ఇతర జిల్లాల నుంచి వచ్చి ఉద్యోగం చేస్తున్న ఉద్యోగులు రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాలతో ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

విద్యార్థులను అభినందించిన డీఈవో



బహుమతులు సాధించిన విద్యార్థులతో డీఈవో

నిజామాబాద్ కల్చరల్, సెప్టెంబరు 13 (ఆంధ్రజ్యోతి): వివిధ పాఠశాలల నుంచి విద్యార్థులు జాతీయ స్థాయిలో కవిత, కథా రచన పోటీలో పాల్గొని బహుమతులు సాధించిన విద్యార్థులకు డీఈవో అశోక్ అభినందించారు. శనివారం ఇందూరు జిల్లా బాలసాహిత్య వేదిక ఆధ్వర్యంలో జరిగిన అభినందన సభకు ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ ఖమ్మం నుంచి పురిమళ్ల ఫౌండేషన్ వారు నిర్వహించిన జాతీయస్థాయి కవిత, కథా రచన పోటీలో జిల్లాకు చెందిన వందమంది విద్యార్థులు పాల్గొనగా 13 మందికి బహుమతులు రావడం అభినందనీయమని అన్నారు. తెలుగుభాష సృజనలో విద్యార్థులను ప్రోత్సహించిన ఉపాధ్యాయులు బాలసాహిత్య వేదికఅధ్యక్షుడు డాక్టర్ కాసర్ల నరేష్‌ను అభినందించారు. కార్యక్రమంలో బాలసాహిత్య వేదిక ప్రధాన కార్యదర్శి ప్రవీణ్‌కుమార్, కోశాధికారి శ్రీనివాస్, అమర్‌నాథ్, స్వర్ణ, సమత, వసంత, లక్ష్మణ్, కందకుర్తి ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

ఎస్సారెస్పీకి లక్షా 32వేల క్యూసెక్కుల ఇన్‌ఫ్లో

- 22 వరద గేట్ల ద్వారా కొనసాగుతున్న నీటి విడుదల
- ప్రాజెక్టు ప్రధాన కాలువలకు కొనసాగుతున్న నీటి విడుదల

మెండోర, సెప్టెంబరు 13 (ఆంధ్రజ్యోతి): శ్రీరాంసాగర్ ప్రాజెక్టుకు ఎగువ ప్రాంతాల నుంచి లక్షా 32వేల క్యూసెక్కుల వరద వచ్చి చేరుతోంది. దీంతో 22 వరద ప్రాజెక్టు గేట్ల ద్వారా లక్షా 14వేల క్యూసెక్కుల నీటిని కిందికి వదిలేస్తున్నట్లు ప్రాజెక్టు ఈఈ చక్రపాణి తెలిపారు. ప్రాజెక్టులోకి శుక్రవారం రాత్రి వరద పెరగడంతో 8వరద గేట్లను ఎత్తి గోదావరిలోకి నీటిని విడుదల చేశారు. ప్రాజెక్టు నుంచి వరద కాలువ ద్వారా 8వేల క్యూసెక్కుల నీటిని ఎస్కేపు గేట్ల ద్వారా గోదావరిలోకి వదులుతున్నారు. సరస్వతీ కాలువ ద్వారా 800 క్యూసెక్కులు, ఆవిరి రూపంలో 684 క్యూసెక్కులు, మిషన్ భగీరథకు 231 క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తున్నారు. ప్రాజెక్టులో ప్రస్తుత నీటిమట్టం 1091 అడుగుల 80 టీఎంసీల నీటి నిల్వ ఉంది. జూన్ 1 నుంచి ప్రాజెక్టులోకి 390 టీఎంసీల వరద చేరగా, ప్రాజెక్టు వరద గేట్ల ద్వారా ప్రధాన కాలువల ద్వారా 32 టీఎంసీల నీటిని విడుదల చేసినట్లు ప్రాజెక్టుఈఈ తెలిపారు.



ప్రాజెక్టు నుంచి విడుదలవుతున్న నీరు

ఇతర పార్టీ నేతలు టికెట్ల కోసం
బీజేపీ వైపు చూస్తున్నారు

- స్థానిక సంస్థల ఎన్నికల కార్యశాలలో ఎంపీ అర్వింద్ ధర్మపురి



మాట్లాడుతున్న నిజామాబాద్ ఎంపీ అర్వింద్ ధర్మపురి

నిజామాబాద్, సెప్టెంబరు 13 (ఆంధ్రజ్యోతి ప్రతినిధి): స్థానిక సంస్థల ఎన్నికల్లో బీజేపీ టికెట్ కోసం అన్నిపార్టీల నాయకులు క్యూ కడుతున్నారని, గెలుపు గుర్రాలకే టికెట్లు ఇస్తామని నిజామాబాద్ ఎంపీ అర్వింద్ ధర్మపురి అన్నారు. బీజేపీ జిల్లా కార్యాలయంలో శనివారం స్థానిక సంస్థల ఎన్నికలపై సేవా పక్షం జిల్లా కార్యశాల కార్యక్రమాన్ని నిర్వహించారు. సమావేశంలో పాల్గొన్న ఎంపీ అర్వింద్ మాట్లాడుతూ జిల్లాలో స్థానిక సంస్థల ఎన్నికల్లో అన్ని సీట్లు బీజేపీ గెలుచుకుంటుందని ఆయన విశ్వాసం వ్యక్తం చేశారు. జిల్లా పరిషత్‌పై బీజేపీ జెండా ఎగురుతుందని కాంగ్రెస్ పార్టీ గెలిచే పరిస్థితి లేదని ఆ పార్టీ క్యాడరే తమకు ఫోన్‌లు చేస్తున్నారని అన్నారు. కాంగ్రెస్ పార్టీని నమ్మే పరిస్థితి లేదని తమకు బీజేపీ టిక్కెట్లు ఇవ్వాలని చాలామంది కోరుతున్నారని అన్నారు. బీజేపీ కార్యకర్తలు ఎవరూ ఆందోళన చెందవద్దన్నారు. ప్రధాని మోదీ నాయకత్వంలో దేశం అన్నిరంగాల్లో వేగంగా అభివృద్ధి చెందుతుందని స్వచ్ఛభారత్, డిజిటల్ ఇండియా, మహిళా సాధికారత, యువతకు ఉపాధి అవకాశాల కోసం బీజేపీ ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. బీజేపీ జిల్లా అధ్యక్షుడు దినేష్ కు లాచారి మాట్లాడుతూ బీజేపీకి కార్యకర్తలే బలం అని సేవా, సమర్పణ భావంతో ప్రతి ఇంటికి బీజేపీ సిద్ధాంతాలను తీసుకెళ్లాలన్నా రు. సమావేశంలో పసుపు బోర్డు చైర్మన్ పల్లె గంగారెడ్డి, బీజేపీ రాష్ట్ర కార్యదర్శి గోపిడి స్రవంతిరెడ్డి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మోహన్‌రెడ్డి, మేడపాటి ప్రకాశ్‌రెడ్డి, లక్ష్మీనారాయణ, న్యాలంరాజు, రాంచందర్, పాలెపు రాజు, నర్సారెడ్డి, తదితర పాల్గొన్నారు.

కాంగ్రెస్ నాయకుల చేతిలో లా అండ్ ఆర్డర్

- అందువల్లే జిల్లాలో ఉగ్ర లింకులు : నిజామాబాద్ ఎంపీ అర్వింద్ ధర్మపురి

నిజామాబాద్, సెప్టెంబరు 13 (ఆంధ్రజ్యోతి ప్రతినిధి): శాంతి భద్రతల పర్యవేక్షణ పోలీసులు కాకుండా కాంగ్రెస్ నాయకులు నడిపిస్తున్నారని, అందుకే జిల్లాలో ఉగ్ర లింకులు బయటపడుతున్నాయని నిజామాబాద్ ఎంపీ అర్వింద్ ధర్మపురి అన్నారు. శనివారం నిజామాబాద్ సీపీ సాయిచైతన్యతో భేటీ అనంతరం ఆయన విలేకరులతో మాట్లాడారు. ఇటీవల బోధన్ పట్టణంలో యువకుడు ఉగ్రవాదులతో సంబంధం ఉన్న కారణాలతో ఎన్ఐఏ సోదాలు నిర్వహించి అరెస్టు చేసిన విషయాన్ని ఆయన ప్రస్థావించారు. గతంలో పీఎఫ్ఐ, సెమీ కార్యకలాపాలు జిల్లాలో జరిగాయని ఇప్పుడు తీవ్ర వాదులతో లింక్ ఉన్నట్లు యువకుడు అరెస్టు కావడం జిల్లా ప్రజలు భయాందోళనకు గురవుతున్నారని అన్నారు. జిల్లాలోని కాంగ్రెస్ నాయకులు పోలీసులపై ఒత్తిడి తెస్తూ కేవలం ఓటు బ్యాంకు రాజకీయం చేస్తున్నారని ఇవన్నీ సమాజానికి ముప్పు కలిగిస్తాయని అన్నారు. గతంలో బీఆర్ఎస్ ప్రభుత్వం కూడా ఇదే తరహా పాలన చేసిందని ఇప్పుడు కాంగ్రెస్ కూడా హిందువులపై చులకన భావం, హిందువుల పండగలంటే ఇబ్బందులకు గురిచేస్తున్నారని అన్నారు. హిందువులు, ముస్లింలు అనే కారణాలతో కేసులు నమోదు చేయడం బాధాకరమన్నారు. ఇటీవల నవీపేటలో రాజస్థాన్‌కు చెందిన యువకుడు గణేష్ నిమజ్జనం రోజు కాశాయ జెండాతో ఫొటో (మిగతా 8వ పేజీలో)

నేడు, రేపు రోలర్ స్కేటింగ్ ఎంపికలు

సుభాష్‌నగర్, సెప్టెంబరు 13 (ఆంధ్రజ్యోతి): జిల్లా స్థాయి రోలర్ స్కేటింగ్ ఎంపికలను ఆదివారం, సోమవారం నిర్వహిస్తున్నట్లు రోలర్ స్కేటింగ్ అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులు మీసాల శ్రీనివాస్, రామచందర్‌లు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. నగరంలోని డీవైఎస్‌వో మైదానంలో ఈ ఎంపికలను నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. అండర్-4 నుంచి 18వరకు 18 ఏళ్లు దాటిన వారికి స్పీడ్ క్వాడ్ ఫీడింగ్ లైన్‌లో ఎంపికలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. వివరాల కోసం 9182339154 నెంబర్‌ను సంప్రదించాలని కోరారు.

ఎస్సారెస్పీని సందర్శించిన హైకోర్టు న్యాయాధికారులు



మెండోరా, సెప్టెంబరు 13 (ఆంధ్రజ్యోతి): శ్రీరాంసాగర్ ప్రాజెక్ట్‌ను హైకోర్టు న్యాయాధికారులు జస్టిస్ సామ్‌కోషి, జస్టిస్ సృజన శనివారం సందర్శించారు. న్యాయాధికారులు నిర్మల్ జిల్లా పర్యటనను ముగించుకొని తిరుగు ప్రయాణంలో శ్రీరాంసాగర్ ప్రాజెక్ట్‌ను సందర్శించారు. ప్రాజెక్ట్ ఎగువ ప్రాంతాల నుంచి వస్తున్న ఇన్‌ఫ్లో, ఔట్‌ఫ్లో వివరాలను, ప్రాజెక్ట్ చరిత్రను ప్రాజెక్టు అధికారులను అడిగి తెలుసుకున్నారు. న్యాయాధికారులను నిజామాబాద్ కలెక్టర్ వినయ్‌కృష్ణారెడ్డి మర్యాద పూర్వకంగా కలిసి వారికి పూల మొక్కలు అందజేసి స్వాగతం పలికారు. అనంతరం న్యాయాధికారులు కలెక్టర్‌తో భేటీ అయ్యారు. జిల్లాలో అమలవుతున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలపై చర్చించారు.

రాష్ట్రంలో రైతు వ్యతిరేక పాలన

- మళ్లీ పాత రోజులు ముందుకొస్తున్నాయ్
- యూరియా కొరత తీవ్రంగా ఉంది: ఎమ్మెల్యే ప్రశాంత్‌రెడ్డి



మాట్లాడుతున్న బాల్కొండ ఎమ్మెల్యే ప్రశాంత్‌రెడ్డి

నిజామాబాద్, సెప్టెంబరు13 (ఆంధ్రజ్యోతి ప్రతినిధి): రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ రైతు వ్యతిరేక పాలనను సాగిస్తోందని బాల్కొండ ఎమ్మెల్యే వేముల ప్రశాంత్‌రెడ్డి విమర్శించారు. శనివారం మోర్తాడ్‌లో ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. రాష్ట్రంలో యూరియా కొరత తీవ్రంగా ఉందని అన్నారు. రైతులు ఇబ్బందులు పడుతున్నా ఈ ప్రభుత్వానికి దున్న పోతు మీద వానపడ్డట్లు ఉందని అన్నారు. గతంలో కేసీఆర్ కాంగ్రెస్ ప్రభుత్వం వస్తే మళ్లీ పాతరోజులు వస్తాయని చేసిన వ్యాఖ్యలు నిజమయ్యాయని, యూరియా కోసం రైతులు ఇబ్బందులు పడే పరిస్థితి వచ్చిందని అన్నారు. మాజీ సీఎం కేసీఆర్ అప్పు చేసి మరీ అనేక సంక్షేమ కార్యక్రమాలు చేశారని, కానీ సీఎం రేవంత్‌రెడ్డి అప్పులు చేస్తూ ఢిల్లీకి మూటలు పంపడం తప్ప ఏం చేస్తున్నాడో సమాధానం చెప్పాలన్నారు. ఒక సంచి యూరియా కోసం చెప్పులు, పట్టా బుక్కులు లైన్‌లో పెట్టి గంటల తరబడి రైతులు ఇబ్బందులను ఎదుర్కొంటున్నా ప్రభుత్వం స్పందించడం లేదన్నారు. రాష్ట్రంతోపాటు బాల్కొండ నియోజకవర్గంలో యూరియా కొరత ఉందని, రైతులు రాత్రింబవళ్లు తిండి, నిద్ర ఆహారాలు మాని యూరియా కోసం పడిగాపులు కాస్తున్నారని అన్నారు. రూ.2లక్షల రుణమాఫీ కాలేదని, రైతుభరోసా ఎగ్గొట్టారని, బోనస్ జాడే లేదని విమర్శించారు. కేసీఆర్, కేటీఆర్, హరీష్‌రావులపై విచారణ పేరుతో అక్రమ కేసులు పెట్టి వారిని ఎలా జైల్లో వేద్దామనే ఆలోచన తప్ప రేవంత్‌రెడ్డికి రైతుల ఇబ్బందులపై శ్రద్ధలేదన్నారు. ఇప్పటికైనా పాలనపై రేవంత్‌రెడ్డి దృష్టిపెట్టాలని రైతులకు సరిపడా యూరియా అందజేయాలని లేదంటే రైతులు, మహిళలతో కలిసి ప్రభుత్వంపై పోరాడుతామన్నారు.

క్రైం సమాచారం

జీజీహెచ్‌లో నవజాత శిశువు మృతి



మృతిచెందిన నవజాత శిశువు

కామారెడ్డిటౌన్,సెప్టెంబరు13(ఆంధ్రజ్యోతి):కామారెడ్డి జీజీహెచ్ (గవర్నమెంట్ జనరల్ ఆసుపత్రి)లో శుక్రవారం అర్ధరాత్రి నవజాత శిశువు మృతిచెందింది. శిశువు కుటుంబీకులు తెలిపిన వివరాల ప్రకారం..తాడ్వాయి మండలం బ్రహ్మాజీ వాడికి చెందిన అఖిల శుక్రవారం సాయంత్రం 4 గంటలకు ప్రసవం నిమిత్తం ఆసుపత్రికి తీసుకువచ్చారు. మొదటి కాన్పు కావడంతో అఖిలకు నార్మల్ డెలివరీ చేసేందుకు ప్రయత్నించారు. అయితే అప్పటికే శిశువు కడుపులోనే మృతిచెందడంతో బాధితులు రాత్రి ఆందోళన చేశారు. వైద్యుల నిర్లక్ష్యం కారణంగానే తమ శిశువు మృతిచెందిందని ఆరోపించారు. ఈ విషయంపై ఆసుపత్రి సూపరింటెండెంట్ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ఉమ్మనీరు మింగడం వల్లనే శిశువుమృతిచెందిందని తెలిపారు.ఇందులోవైద్యుల నిర్లక్ష్యం ఏమిలేదని పేర్కొన్నారు.

విద్యుదాఘాతంతో గేదెల మృతి



మృతి చెందిన గేదెలు

లింగంపేట,సెప్టెంబరు 13(ఆంధ్రజ్యోతి):లింగంపేట మండలంలోని భవానిపేటలో శనివారం విద్యుదాఘాతంతో మూడు గేదెలు మృతి చెందినట్లు లైన్‌మెన్ పాండు తెలిపారు. గ్రామానికి చెందిన బాలయ్య పొలం వద్ద బోరు మోటరుకు సంబంధించిన సర్వీస్ వైరు తెగిపోయి ఫినిషింగ్ వైర్‌పై పడిందని మేతకు వచ్చిన గేదెలు ఫినిషింగ్ వైరు తాకగా విద్యుత్ ప్రవాహం జరిగి విద్యు దాఘాతంతో మృతి చెందినట్లు ఆయన తెలిపారు. గేదెలు గ్రామానికి చెందిన ఆకుల మహేందర్, గుండ్ర సత్యనారాయణ, గుండ్ర పరందాములుకు చెందిన గేదెలు ఉన్నాయని వాటి విలువ రూ.3 లక్షల వరకు ఉంటుందని రైతులు తెలిపారు. ప్రభుత్వం తమను ఆదుకోవాలని రైతులు కోరుతున్నారు.

గుండెపోటుతో యువకుడి మృతి



నరేష్ (ఫైల్‌ఫోటో)

బీర్కూర్,సెప్టెంబరు 13 (ఆంధ్రజ్యోతి): బీర్కూర్ మండలం బరంగ్ ఎడ్గి గ్రామానికి చెందిన మానప్పగారి నరేష్ (26) అనే యువకుడు శనివారం గుండెపోటుతో మృతి చెందాడు. నరేష్ హైదరాబాద్‌లోని ఒక ప్రైవేట్ కంపెనీలో జాబ్ చేస్తున్నాడు. అయితే గతవారం రోజుల క్రితం వైరల్ ఫీవర్ వచ్చింది. అక్కడే ఆసుపత్రిలో చూపించుకున్నాడు. అయినా జ్వరం తగ్గకపోవడంతో రెండు రోజుల క్రితం బరంగ్ ఎడ్గీలోని తన ఇంటికి వచ్చాడు. అతడి ఆరోగ్య పరిస్థితి విషమించింది. నిజామాబాద్‌కు తరలించి వైద్య పరీక్షలు నిర్వహించారు. అంతా నార్మల్ గానే ఉందని రిపోర్టు వచ్చింది. ఆసుపత్రి నుండి బయటకు వస్తుండగా ఛాతీలో తీవ్రమైన నొప్పి వచ్చింది. అక్కడికక్కడే కుప్పకూలాడు. గుండెపోటుతో మృతి చెందినట్లు వైద్యులు తెలిపారు. మృతుడి తల్లిదండ్రులు రాచప్ప, రాజబాయి దంపతులకు ముగ్గురు పిల్లలు. ఇద్దరు కుమార్తెలు, ఒక కుమారుడు ఉన్నారు. ఇద్దరు కుమార్తెలకు వివాహలు జరిగాయి. చిన్న వాడైన నరేష్ మృతి అందరిని కంటతడి పెట్టించింది. మృతుడి వివాహం కాలేదు. తల్లిదండ్రులు కన్నీరు మున్నీరు అయ్యారు. గ్రామంలో విషాద ఛాయలు అలుముకున్నాయి.

'తెలంగాణ విమోచన దినోత్సవాన్ని అధికారికంగా నిర్వహించాలి'



లింగంపేటలో మాట్లాడుతున్న బీజేపీ మండలాధ్యక్షుడు క్రాంతికుమార్

లింగంపేట, సెప్టెంబర్ 13 (ఆంధ్రజ్యోతి): నిజాం నిరంకుశత్వం నుంచి వీడి స్వాతంత్ర్య తెలంగాణగా ఏర్పడిన సెప్టెంబర్ 17న ప్రభుత్వం తెలంగాణ విమోచన దినోత్సవాన్ని అధికారికంగా నిర్వహించాలని బీజేపీ మండలాధ్యక్షుడు క్రాంతికుమార్ డిమాండ్ చేశారు. లింగంపేట మండల కేంద్రంలో శనివారం ఏర్పాటుచేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. కేసీఆర్ తెలంగాణ పేరుతో పార్టీ పెట్టి తొమ్మిదేళ్ల అధికారంలో ఉండి తెలంగాణ విమోచన దినోత్సవాన్ని మరిచిపోయారని విమర్శించారు. ఇప్పుడు కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి రెండేళ్లు కావస్తున్నా తెలంగాణ విమోచన దినంను అధికారికంగా నిర్వహించకపోవడం తెలంగాణ ప్రజలను మోసం చేయడమేనని ఆయన అన్నారు. కార్యక్రమంలో జిల్లా కౌన్సిల్ మెంబర్ రాంచందర్, రజనీకాంత్, అంద్యాల ఉదయ్, విష్ణువర్దన్, సుభాష్, నరేష్, పోషెట్టి, ఎల్లేషం, మల్లయ్య, సంతోష్, గణేష్, కళ్యాణ్‌లతో పాటు నాయకులు ఉన్నారు.

రెండవ రాష్ట్ర మహాసభను విజయవంతం చేయండి



బాద్గుణ లో రెండవ రాష్ట్ర మహాసభ పోస్టర్లను ఆవిష్కరిస్తున్న నాయకుడు

నందిపేట, సెప్టెంబరు, 13(ఆంధ్రజ్యోతి): నిజామాబాద్ జిల్లా కేంద్రంలో అక్టోబర్ 11, 12 వ తేదీలలో జరిగే తెలంగాణ బహుళ జన బీడీ కార్మిక సంఘం, బీఎల్‌టీయూ రాష్ట్ర మహాసభలను విజయవంతం చేయాలని రాష్ట్ర అధ్యక్షుడు ఎస్ సిద్దిరాములు కోరారు. శనివారం నందిపేట మండలంలోని బాద్గుణ గ్రామంలో రాష్ట్ర మహాసభల పోస్టర్లను ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సిద్ది రాములు మాట్లాడుతూ అక్టోబర్ 11న తిలక్ గార్డెన్ నుంచి పాత కలెక్టర్ కార్యాలయం వరకు భారీ ర్యాలీ అనంతరం బహిరంగ సభ ఉంటుందని, 12న అంబేద్కర్ భవనంలో ప్రతినిధుల సమావేశం ఉంటుందని మొదటి రోజు బహిరంగ సభకు గ్రామీణాభివృద్ధి, శిశుసంక్షేమ, జిల్లా ఇంచార్జి మంత్రి సీతక్కతో పాటు బీఎల్ రాష్ట్ర జిల్లా బాధ్యులు హాజరవుతారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కోశాధికారి సయ్యద్, బాద్గుణ బీడీ కార్మికులు తదితరులున్నారు.

జోస్ అలుక్కాస్ సామాజిక సేవలు అభినందనీయం

» జిల్లాలోని ప్రాధాన్యత రంగాలైన ఆసుపత్రులకు, పాఠశాలలకు అవసరమైన సామగ్రిని సమకూరుస్తున్న సంస్థ జోస్ అలుక్కాస్



ఉపాధ్యాయులకు చెక్కును అందజేస్తున్న ఎంపీ అర్వింద్

సుభాష్‌నగర్/బోధన్,సెప్టెంబరు13(ఆంధ్రజ్యోతి):సమాజంలో విద్యవైద్యరంగాలకు జోస్ అలుక్కాస్ సంస్థ చేస్తున్న సేవా కార్యక్రమాలు అభినందనీయమని నిజామాబాద్ పార్లమెంట్ సభ్యుడు ధర్మపురి అర్వింద్అన్నారు.శనివారం జోస్‌అలుక్కాస్ జువెలరీ షోరూం 3వ వార్షికోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈకార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ఎంపీఅర్వింద్ ధర్మపురి మాట్లాడుతూ గతమూడు సంవత్సరాలుగా జిల్లాలోని ప్రాధాన్యత రంగాలైన ఆసుపత్రులకు, పాఠశాలలకు అవసరమైన సామాగ్రిని సమకూరుస్తున్నారనికొనియాడారు.ప్రస్తుతం 3వవార్షికోత్సవాన్ని పురస్కరించుకొని చేపడుతున్న కార్యక్రమాలు స్ఫూర్తిదాయకంగా నిలుస్తాయని అన్నారు. 4ప్రభుత్వ పాఠశాలలకు సుమారు రూ.6లక్షల 96వేల విలువగల కంప్యూటర్లు, డిజిటల్ టీవీ, తాగునీటి శుద్ధి యంత్రం లాంటి మౌలిక సదుపాయాల కల్పనకు నిధులు ఇవ్వడం హర్షనీయమన్నారు. ప్రతీ సంవత్సరం ఇలాంటి సేవా కార్యక్రమాలు చేసి ప్రజల మన్నలను పొందాలని ఆకాంక్షించారు. బంగారు వజ్రాభరణాల వ్యాపారంలో నమ్మకమైన సంస్థగా ప్రఖ్యాతిగడించిన జోస్ అలుక్కాస్ జువెల్లరీ షోరూం వ్యాపారంలో అభివృద్ధి చెంది సమాజ సేవలను విస్తరించాలని కోరారు. ప్రతి ఒక్కరు సంస్థ చేస్తున్న సేవలను ఆదర్శంగా తీసుకోవాలని సూచించారు. సమాజ సేవలో వివిధ రంగాల ప్రతినిధులు అభివృద్ధిలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. 3వ వార్షికోత్సవం సందర్భంగా ఈనెల 13 నుంచి 19 వరకు ప్రత్యేక ఆఫర్లు అందిస్తున్నామని జోస్‌అలుక్కాస్ సంస్థ ప్రతినిధులు తెలిపారు. 75వేల విలువగల బంగారు ఆభరణాల కొనుగోలుపై ఒకగోల్డ్‌కాయిన్ ఉచితంగా అందజేయడం జరుగుతుందన్నారు. అంతకుముందు ఎంపీచేతుల మీదుగా సీఎస్‌ఆర్ ఫండ్ చెక్కులను పంపిణీ చేశారు. కేక్ కట్‌చేసి 3వ వార్షికోత్సవ సంబరాలను జరుపుకున్నారు. ఈ కార్యక్రమం లో బ్రాంచ్ మేనేజర్ దానిష్, అసిస్టెంట్ మేనేజర్ సజయ్, అకౌంట్స్ మేనేజర్ జితిన్, పీఆర్ వోపి ప్రైరనరేందర్ సిబ్బంది, ప్రతినిధులు పాల్గొన్నారు.జిల్లా కేంద్రంలోని జోలూక్కాస్ నగల షోరూం యాజమాన్యం బోధన్ ప్రభుత్వ ఉన్నత పాఠశాల(జేసీ) విద్యార్థుల అభివృద్ధి కోసం రూ.3,72,900 చెక్కును ఎంపీ చేతుల మీదుగా అందజేశారు. ఈ సందర్భంగా ఎంపీ ధర్మపురి అరవింద్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల విద్యార్థుల సౌకర్యార్థం షోరూం యాజమాన్యం నిధులు అందజేయడం అభినందనీయమన్నారు.

నవీపేటలో మహిళా ఓటర్లే అధికం



నవీపేట మండల పరిషత్ కార్యాలయం

నవీపేట,సెప్టెంబరు13(ఆంధ్రజ్యోతి): రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలకు సంబంధించి ఇటీవల అధికారులు విడుదల చేసిన నవీపేట మండల ఓటర్ల జాబితాలో పురుషుల కంటే మహిళ ఓటర్లే అధికంగా ఉన్నారు. మండలంలోని 90 శాతం గ్రామాలలో మహిళ ఓటర్లు అధికంగా ఉండగా మిగిలిన గ్రామాలలో పురుషుల ఓటర్లు నామమాత్రంగా అధికంగా ఉన్నారు. మండలం వారీగా చూస్తే పురుషుల ఓటర్లు 21,495 మంది ఉండగా మహిళ ఓటర్లు 24,822మంది ఓటర్లు ఉన్నారు. నవీపేట మండలంలో 32 గ్రామ పంచాయతీలకు గాను 288 వార్డులు, 299 పోలింగ్ బూత్‌లు ఉన్నాయి. ఇందులో గ్రామాల వారిగా చూస్తే అభంగపట్నంలో పురుషులు 715, స్ర్తీలు 890 మొత్తం ఓటర్లు 1605, అబ్బాపూర్(బి) తండాలో పురుషులు 549, స్ర్తీలు 546, మొత్తం ఓటర్లు 1095, అబ్బాపూర్(ఎం) పురుషులు 408, స్ర్తీలు 487, మొత్తం ఓటర్లు 895, అనంతగిరి పురుషులు 347, స్ర్తీలు 430, మొత్తం ఓటర్లు 777, ఆశాజ్యోతి కాలనీ పురుషులు 406, స్ర్తీలు 478, మొత్తం ఓటర్లు 884, బినోల పురుషులు 820, స్ర్తీలు 951,మొత్తం ఓటర్లు 1771, ధర్మారం పురుషులు 217, స్ర్తీలు 256, మొత్తం ఓటర్లు 473, ఫత్తేనగర్ పురుషులు 397, స్ర్తీలు 461, మొత్తం ఓటర్లు 858, గాంధీనగర్ పురుషులు 206, స్ర్తీలు 239, మొత్తం ఓటర్లు 445, హనుమాన్ ఫారం పురుషులు 228, స్ర్తీలు 253, మొత్తం ఓటర్లు 481, జన్నేపల్లి పురుషులు 1035, స్ర్తీలు 1241, మొత్తం ఓటర్లు 2276, కమలాపూర్ పురుషులు 694, స్ర్తీలు 768, మొత్తం ఓటర్లు 1462, కోస్లీ పురుషులు 1320, స్ర్తీలు 1528, మొత్తం ఓటర్లు 2848, లింగాపూర్ పురుషులు 515, స్ర్తీలు 592, మొత్తం ఓటర్లు 1107, మద్దెపల్లి పురుషులు 450, స్ర్తీలు 541, మొత్తం ఓటర్లు 991, మహంతం పురుషులు 359, స్ర్తీలు 453, మొత్తం ఓటర్లు 812, మట్టయ్య ఫారం తండా పురుషులు 221, స్ర్తీలు 254, మొత్తం ఓటర్లు 475, మిట్టాపూర్ పురుషులు 239, స్ర్తీలు 258, మొత్తం ఓటర్లు 497, మోకన్‌పల్లి పురుషులు 777, స్ర్తీలు 912, మొత్తం ఓటర్లు 1689, నాగేపూర్ పురుషులు 779, స్ర్తీలు 925, మొత్తం ఓటర్లు 1704, నాళేశ్వర్ పురుషులు 1283, స్ర్తీలు 1446, మొత్తం ఓటర్లు 2729, నందిగామ పురుషులు 573, స్ర్తీలు 632, మొత్తం ఓటర్లు 1205, నాడాపూర్ పురుషులు 464, స్ర్తీలు 567, మొత్తం ఓటర్లు 1031, నవీపేట పురుషులు 4,859, స్ర్తీలు 5,574, మొత్తం ఓటర్లు 10,433, నిజాంపూర్ పురుషులు 446, స్ర్తీలు 521, మొత్తం ఓటర్లు 967, పోతంగల్ పురుషులు 448, స్ర్తీలు 554, మొత్తం ఓటర్లు 1002, రాంపూర్ పురుషులు 532, స్ర్తీలు 623, మొత్తం ఓటర్లు 1155, శివతండా పురుషులు 270, స్ర్తీలు 254, మొత్తం ఓటర్లు 524, సిరన్‌పల్లి పురుషులు 406, స్ర్తీలు 437, మొత్తం ఓటర్లు 843, స్టేషన్ ఏరియా పురుషులు 562, స్ర్తీలు 663, మొత్తం ఓటర్లు 1225, తుంగిని పురుషులు 274, స్ర్తీలు 306, మొత్తం ఓటర్లు 580, యంచ పురుషులు 696, స్ర్తీలు 782, మొత్తం ఓటర్లు 1478 నమోదయ్యారు. మండలం వారీగా చూస్తే మండలంలో పురుషుల ఓటర్లు 21,495 కాగా మహిళ ఓటర్లు 24,822, మొత్తం ఓటర్లు 46,317 ఓటర్లుగా నమోదయ్యారు.

ఫొటో స్టూడియో అసోసియేషన్ కమిటీ ఎన్నిక

బోధన్,సెప్టెంబరు13(ఆంధ్రజ్యోతి): బోధన్ పట్టణ ఫోటో స్టూడియో అసోసియేషన్ నూతన కమిటీని శనివారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. నూతన అధ్యక్షులుగా మురళి, ఉపాధ్యక్షులుగా గణేష్, సెక్రెటరీగా అనిల్ రెడ్డి, జాయింట్ సెక్రెటరీగా శ్రీకాంత్, భాస్కర్, శ్యామ్, కోశాధికారిగా ఉమాకాంత్, మధులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అనంతరం నూతన కమిటీ ప్రమాణ స్వీకారం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పట్టణ సీఐ వెంకట నారాయణ, నిజామాబాద్ ఫోటో గ్రాఫర్స్ ఇన్‌చార్జి అధ్యక్షులు వేముల శ్రీనివాస్‌లతో పాటు పట్టణ ఫోటో గ్రాఫర్లు తదితరులు పాల్గొన్నారు.

వ్యవసాయ తోటలో డ్రిప్ గేట్‌వాల్వుల ధ్వంసం సుమారు 20 వేల ఆస్తినష్టం



గుర్తుతెలియన వ్యక్తులు ధ్వంసం చేసిన డ్రిప్ గేట్ వాల్వులు

కమ్మర్‌పల్లి, సెప్టెంబరు 13: (ఆంధ్రజ్యోతి) కమ్మర్‌పల్లి మండల కేంద్రానికి చెందిన రైతు బద్దం పెద్ద రాజేశ్వర్‌కు చెందిన వ్యవసాయతోటలో శనివారం డ్రిప్ ద్వార సాగునీరందించే గేట్‌వాల్వులను గుర్తు తెలియని వ్యక్తులు ధ్వంసం చేసినట్లు బాదిత రైతు బావురుమన్నాడు నాగాపూర్ ప్రధనరహదారి సమీపంలో రైల్వేబ్రిడ్జీ పక్కనే గల తన వ్యవసాయ తోటలో ఎవరో గుర్తతెలియని వ్యక్తులు సుమారు 13 గేట్‌వాల్వులను పూర్తిగా ధ్వంచేసి నట్లు వాటి విలువ సుమారు 20 వేల రైఎయలు ఉంటుందని బాదిత రైతు రాజేశ్వర్ తెలిపారు. ఈ మెరకు స్థానిక పోలీసులకు పిర్యాదుచేయనున్నట్లు తెలిపారు

టీబీ రోగులకు పోషక విలువల సరుకుల వితరణ



సరుకులను అందిస్తున్న డాక్టర్ రాజ్ కుమార్

సాలూర,సెప్టెంబరు13(ఆంధ్రజ్యోతి): సాలూర మండల కేంద్ర పరిధిలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో నిక్షయ్ పోషణ యోజన కింద టీబీ రోగులకు పోషక విలువలతో కూడిన సరుకులను మండల వైద్య ప్రత్యేక అధికారి ఆధ్వర్యంలో శనివారం టీబీ రోగులకు వితరణ చేశారు. సాలూర మండల పరిధిలో 9 మంది టీబీ వ్యాధిగ్రస్తులు ఉన్నట్లు వెల్లడించారు. 9మంది టీబీ వ్యాధిగ్రస్తులను దత్తత తీసుకుని ప్రతి నెల సుమారు రూ.500 విలువ గల సరుకులను అందిస్తున్నట్లు పేర్కొన్నారు. సరైన సమయంలో టీబీని గుర్తించి చికిత్స అందిస్తే రోగాన్ని నివారించవచ్చు అని స్పష్టం చేశారు. టీబీ రోగులు తీసుకోవాల్సిన ముందస్తు జాగ్రత్తలను డాక్టర్ వివరించారు. డాక్టర్లు తెలియపరిచిన సూచనలు, సలహాలు పాటించి పోషకాలతో కూడిన ఆహారాన్ని మరియు మందులను సమయానుగుణంగా వాడినట్లయితే ఎలాంటి వ్యాధినైనా నివారించుకోవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్య కేంద్ర సిబ్బంది, టీబీ వ్యాధిగ్రస్తులు తదితరులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయులే భవిష్యత్ నిర్మాతలు



మోర్తాడ్‌లో ఉత్తమ ఉపాధ్యాయుడిని సన్మానిస్తున్న ప్రశాంత్‌రెడ్డి

మోర్తాడ్/జక్రాన్‌పల్లి, సెప్టెంబరు 13 (ఆంధ్రజ్యోతి): రేపటి భవిష్యతు నిర్మాతలు ఉపాధ్యాయులేనని వారి భుజస్కందాలపైనే దేశ భవిష్యతు ఆధారపడి ఉందని బాల్కొండ ఎమ్మెల్యే ప్రశాంత్‌రెడ్డి అన్నారు. బడ్జెట్ స్కూల్ మేనేజ్ మెంట్ అసోసియేషన్ ఆఫ్ తెలంగాణ ఆర్మూర్ డివిజన్ ఆధ్వర్యంలో మోర్తాడ్‌లోని ఆర్అండ్‌బీ ఫంక్షన్ హాల్‌లో శనివారం ఘనంగా గురుపూజోత్సవం నిర్వహించారు. డివిజన్ అధ్యక్షుడు నంబుల గిరి అధ్యక్షతన ఎమ్మెల్యే ప్రశాంత్‌రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై డివిజన్ పరిధిలోని పలు ప్రైవేట్ పాఠశాలలో ఎంపిక చేసిన ఉత్తమ ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ప్రశాంత్‌రెడ్డి మాట్లాడుతూ సమాజ నిర్మాణంలో ఉపాధ్యాయుల పాత్ర వెలకట్టలేనిదని అన్నారు. పిల్లవాని యొక్క భవిష్యతును తీర్చిదిద్దడంలో ఉపాధ్యాయుడు కొవ్వొత్తిల కరిగిపోతాడని, అలాంటి త్యాగమైల భుజస్కందాలపైనే పిల్లల భవిష్యతు ఆధార పడి ఉందని అన్నారు. ప్రభుత్వ పాఠశాలల కంటే ప్రైవేట్ పాఠశాలలోని విద్యార్థులు సంఖ్య అధికంగా ఉందని, ప్రభుత్వం కూడా విద్యాభివృద్ధికి అన్ని రకాలుగా గుర్తు చేస్తుందన్నారు. విద్యాప్రమాణాలను మెరుగు పరిచేందుకు అనేక కార్యక్రమాలను అమలు చేస్తోందని అన్నారు. ప్రైవేట్ పాఠశాలల యజమన్యాలను ఉత్తమ ఉపాధ్యాయులను సన్మానించడం లాంటి కార్యక్రమాలు చేయడం వల్ల ఉపాధ్యాయుల్లో మరింత పట్టుదల పెరుగుతుందని అన్నారు. అలాంటి వ్యక్తులను స్ఫూర్తిగా తీసుకొని పిల్లలు మరింత ఉన్నత స్థాయికి ఎదిగి సమాజ అభివృద్ధిలో భాగస్వాములు కావాలని అన్నారు. ఎంపిక చేసిన ఉత్తమ ఉపాధ్యాయులను శాలువాలు, మెమెంటోలతో ఎమ్మెల్యే ఘనంగా సన్మానించారు. ఆర్మూర్ డివిజన్ అధ్యక్షుడు నంబుల గిరి మాట్లాడుతూ అకుంటిత దీక్షతో పనిచేస్తున్న ఉపాధ్యాయులందరు సన్మాన గ్రహీతలేనని అన్నారు. డివిజన్ పరిధిలోని 46 పాఠశాలల నుంచి 30 మంది ప్రైవేట్ ఉపాధ్యాయులను సన్మానించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జె. మల్లారెడ్డి, యూనియన్ వ్యవస్థాపకులు, లిటిల్ ఫ్లవర్ స్కూల్ అధినేత శశి, కార్యదర్శి రవీందర్, హరీఫ్‌లతో పాటు అన్ని మండలాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఉత్తమ ఉపాధ్యాయుడికి సన్మానం



పోతంగల్‌లో ఉత్తమ ఉపాధ్యాయుడిని సన్మానిస్తున్న దృశ్యం

కోటగిరి,సెప్టెంబరు13(ఆంధ్రజ్యోతి): పోతంగల్ మండల కేంద్రానికి చెందిన మేత్రి నాగయ్యను శనివారం ఎమ్మార్పీఎస్ నాయకులు ఘనంగా సన్మానించారు. నాగయ్య మద్నూర్ మండలం పెద్ద ఎక్లార జిల్లా పరిషత్ పాఠశాలలో పని చేస్తున్న ఉత్తమ ఉపాధ్యాయుడిగా ఎంపికయ్యారు. ఇటీవల కామారెడ్డి జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా ఉత్తమ ఉపాధ్యాయుడిగా అవార్డు అందుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకులు యాదవ రావు, సాయిలు, బాలయ్య, వెంకటి, సురేష్, రాజేష్, హరిదాస్ తదితరులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం

ముప్కాల్,సెప్టెంబరు 13 (ఆంధ్రజ్యోతి): బాల్కొండ మండలంలోని బోదపల్లి గ్రామానికి చెందిన పెండెం అనిల్ కుమార్ కొద్ది రోజుల క్రితం గుండె పోటుతో మృతిచెందగా బీజేపీ ఆధ్వర్యంలో మండల ప్రధాన కార్యదర్శి సాయి కుమార్ పరామర్శించి ఆకుటుంబానికి రూ.10వేలు ఆర్థిక సహాయం అందజేశారు.

ఎంపీని కలిసిన బీజేపీ మండల నాయకులు

భీమ్‌గల్, సెప్టెంబరు 13 (ఆంధ్రజ్యోతి): భారతీయ జనతా పార్టీ యువ మోర్చా మండల నూతన అధ్యక్షునిగా నియమితులైన శెట్టి ప్రేమ్‌చంద్ శనివారం జిల్లా కేంద్రంలో ఎంపీ ధర్మపురి అర్వింద్ భీమ్‌గల్ బీజేపీ మండల అధ్యక్షులు ఆరే రవీందర్ ఆధ్వర్యంలో మర్యాదపూర్వకంగా కలిశారు. మండలంలో పార్టీ బలోపేతానికి మండల శాఖ చేస్తున్న కృషిని ఎంపీ అభినందిస్తూ రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా పనిచేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షులు ఓరగంటి కిషన్, మండల ప్రధాన కార్యదర్శి రామకృష్ణ, మండల నాయకులు ఉన్నారు.

ఎమ్మెల్యే పరామర్శ



పరామర్శిస్తున్న ఆర్మూర్ ఎమ్మెల్యే పైడి రాకేష్‌రెడ్డి

జక్రాన్‌పల్లి,సెప్టెంబరు13(ఆంధ్రజ్యోతి):మండలంలోని మునిపల్లిలో మాజీ ఎంపీపీ రావుల శోభన మహేందర్ గౌడ్ అన్న సుదర్శన్‌గౌడ్ ఇటీవల మృతిచెందగా శనివారం ఆయన కుటుంబ సభ్యులను ఆర్మూర్ ఎమ్మెల్యేపైడి రాకేష్‌రెడ్డి పరామర్శించారు.అనంతరం సుదర్శన్‌గౌడ్ కుటుంబ సభ్యులను ఎమ్మెల్యే పరామర్శించి ఓదార్చారు. ఎమ్మెల్యే వెంట బీజేపీ నాయకుడు వకీల్ గంగారెడ్డి, గాజుల శేఖర్, తదితరులున్నారు.

తొర్లికొండలో శ్రీవారికి పల్లకి సేవ

జక్రాన్‌పల్లి, సెప్టెంబరు, 13(ఆంధ్రజ్యోతి): మండలంలోని తొర్లికొండ గ్రామంలో శనివారం శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయం ఉత్సవాలను భక్తులు, గ్రామస్థులు భక్తీ శ్రద్ధలతో ఘనంగా జరుపుకున్నారు. తెల్లవారు జామునుంచే భక్తులు కొండపైకి చేరుకున్నారు. అనంతరం స్వామివారి పల్లకి సేవనుకొండపై చుట్టు ప్రదక్షణ చేయించారు. ఆలయంలో భక్తులు ప్రత్యేక పూజలు చేసి మొక్కులు తీర్చుకున్నారు.ఈసందర్భంగా ఆలయం వద్ద భక్తుల కోసం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.ఈకార్యక్రమంలో ఆలయకమిటీ చైర్మన్‌సంజీవ్‌గౌడ్,బ్రాహ్మన్‌పల్లి సొసైటీచైర్మన్ కాటిపల్లి నర్సారెడ్డి, ఆలయకమిటీ సభ్యులు,వీడీసీలు, భక్తులు, పాల్గొన్నారు.

చదువుకొని తల్లిదండ్రుల పేరు తేవాలి

» సాంఘీక సంక్షేమ శాఖ జిల్లా సహాయ అధికారి



మాట్లాడుతున్న సాంఘీక సంక్షేమ శాఖ జిల్లా సహాయ అధికారి రొడ్డ రాజగంగారాం

జక్రాన్‌పల్లి, సెప్టెంబరు, 13(ఆంధ్రజ్యోతి):విద్యార్థులు మంచిగా ఇష్టపడి చదువుకొని ఉన్నత స్థాయిలో రాణించి తల్లిదండ్రులకు పేరు తేవాలని సాంఘీక సంక్షేమ శాఖ జిల్లా సహాయాధికారి రొడ్డ రాజగంగారాం అన్నారు. శనివారం మండలంలోని తొర్లికొండ ఎస్సీ హాస్టల్‌లో తల్లిదండ్రుల సమావేశం నిర్వహించారు. విద్యార్థులకు అందిస్తున్న విద్య, ఆహార పదార్థాలు, ఆరోగ్యం, ఆవాసం, విద్యార్థులకు మనోధైర్యం కల్పించడం పై విద్యార్థుల తల్లిదండ్రులకు అవగాహన కల్పించామన్నారు. ఈ కార్యక్రమంలో వార్డెన్ చిట్యాల సంతోష్, విద్యార్థుల తల్లిదండ్రులు, గ్రామ కమిటి సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

వేల్పూర్‌లో అభయాంజనేయ ఆలయంలో ప్రత్యేక పూజలు



అభయాంజనేయ స్వామి

వేల్పూర్,సెప్టెంబరు13 (ఆంధ్రజ్యోతి): వేల్పూర్ మండల కేంద్రంలోని బీసీకాలనీలో శ్రీఅభయాంజనేయ హనుమాన్ ఆలయంలో శనివారం ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించారు. ఆలయ అర్చకులు అరవింద్ శర్మ మంత్రోచ్చారణల మధ్య అంజనేయ స్వామికి ఉదయం పంచామృత అభిషేకం,ప్రత్యేక అలంకరణ, హారతి, ప్రసాద వితరణ వంటి కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం ఆలయ కమిటి ఆధ్వర్యంలో అన్నప్రసాదం వంటివి చేశారు. ఈకార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.

నవీపేట, బినోల సొసైటీలకు పర్సన్ ఇన్‌చార్జీల నియామకం

నవీపేట,సెప్టెంబరు13(ఆంధ్రజ్యోతి): మండలంలోని నవీపేట, బినోల సోసైటీలకు పర్సన్ ఇన్‌చార్జిలుగా ఇటీవల నియామకం జరిగాయి. సంబంధిత సోసైటీలకు దీర్ఘకాలిక రుణాలు, పంట రుణాల వసూలులో వెనుకబడి ఉండడంతో సంబంధిత సోసైటీల పాలకవర్గం పదవి కాలం పొడగింపును ఉన్నతాధికారులు రద్దు చేశారు. నవీపేట సోసైటీ పర్సన్ ఇన్‌చార్జిగా నిజామాబాద్ కోఆపరేటివ్ అసిస్టెంట్ రిజిస్ట్రార్ రమావతి బాధ్యతలు చేపట్టగా, బినోల సోసైటీ పర్సన్ ఇన్‌చార్జిగా అనుపాల రవీందర్ బాధ్యతలు స్వీకరించారు. మండలంలోని నాగేపూర్ సోసైటీ పాలకవర్గం పదవి కాలం పొడగింపు యధావిధిగా కొనసాగనుంది.

పోలీసు విధులకు ఆటంకం కలిగిస్తే కేసు

నవీపేట,సెప్టెంబరు13(ఆంధ్రజ్యోతి): ఈ నెల 9న రాత్రి పోలీస్ విధులకు అటంకం కలిగించిన ఆరుగురిపై కేసు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు. ఈ నెల 9న రాత్రి పలువురు పెద్ద సమూహంగా ఏర్పడి బైక్‌లపై తిరుగుతూ రోడ్లపై నినాదాలు చేశారని అలాగే నవీపేట పోలీస్ స్టేషన్‌లో విధులకు అటంకం కలిగించినందున ఆరుగురిపై శుక్రవారం కేసు నమోదు చేయడం జరిగిందని పోలీసులు పేర్కొన్నారు.

జాతీయ రహదారిపై పశువుల సంచారం

పెద్దకొడప్‌గల్, సెప్టెంబరు 13 (ఆంధ్రజ్యోతి): ఎన్నో సంవత్సరాలుగా ఎదురుచూస్తున్న జాతీయ రహదారి గత కొద్ది సంవత్సరాల కిందట జుక్కల్ నియోజక వర్గం గుండా ప్రారంభమైంది. నియోజక వర్గంలోని నిజాంసాగర్ మండలం బ్రహ్మణపల్లి గ్రామం నుంచి మద్నూర్ మండలం వరకు సుమారుగా 70కి పైగా కిలోమీటర్ల దూరం ఉంది. దీంతో హైదరాబాద్ లాంటి ప్రాంతాలకు వెల్లడానికి సులభంగా ఉండటంతో బాన్స్‌వాడ, జుక్కల్ నియోజక వర్గ ప్రజలతో పాటు, మహారాష్ట్ర, కర్నాటకలకు చెందిన వాహనదారులు ఈ రహదారినే ఆశ్రయిస్తున్నారు. దీంతో ప్రతినిత్యం వంద ల సంఖ్యలో వాహనాలు రాకపోకలు సాగిస్తున్నా యి. ఇక ఈ రహదారి ఎంత ప్రయాణానికి అనుకూలంగా ఉందో ఆ మాదిరిగానే ప్రమాదాలకు నెలవుతుందని వాహనదారులు వాపోతున్నారు. రహదారిపై మేత మేస్తున్న పశువులు, గొర్రెలు అకస్మాత్తుగా రహదారి మధ్యలోకి రావడంతో ప్రమాదాలు జరుగుతున్నాయని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. అధికారులు ఇకనైనా స్పందించి జాతీయ రహదారిపైకి పశువులు, ఇతర జీవాలు రాకుండా చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.


రహదారిపై సంచరిస్తున్న పశువులు

మద్నూర్‌లో రైతుల రాస్తారోకో

మద్నూర్, సెప్టెంబరు 13 (ఆంధ్రజ్యోతి): మండలంలో ఇటీవల చిరుత పులి సంచరిస్తుందని రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఈ విషయం ఫారెస్టు అధికారులకు తెలిసినప్పటికీ వారు ఎటువంటి చర్యలు తీసుకోవడం లేదంటూ మండల కేంద్రంలో శనివారం సాయంత్రం పాత బస్టాండ్ వద్ద రైతులు రాస్తారోకో నిర్వహించారు. ఆదివారం ఫారెస్టు అధికారి మద్నూర్ మండలానికి వచ్చినప్పుడు రైతులు వినతి పత్రం అందజేశారు. వ్యవసాయ భూముల్లో సోయా పంట ఉందని రెండు రోజులుగా రైతులు వ్యవసాయ పంటల వైపు వెళ్లడం లేదని అధికారులు చిరుత పులి సంచారంపై ఎటువంటి ప్రకటన చేయకపోవడంతో రైతులు భయాందోళన చెందుతున్నారని ఫారెస్టు అధికారులు స్పందించి డ్రోన్ కెమెరా ద్వారా పులి సంచారం తెలుసుకోవాలని బోన్లు ఏర్పాటు చేయాలని రైతుల డిమాండ్ చేశారు.


రాస్తారోకో చేస్తున్న రైతులు


భక్తులనుద్దేశించి మాట్లాడుతున్న నరేంద్ర ఆచార్య

భక్తి ద్వారా మోక్షం లభిస్తుంది

● జగద్గురు రామానంద నరేంద్ర ఆచార్య

మద్నూర్, సెప్టెంబరు 13 (ఆంధ్రజ్యోతి) : దైవభక్తి గురుభక్తి వల్ల మోక్షం కలుగుతుందని జగద్గురు రామానంద నరేంద్ర చార్య జీ. అన్నారు. జుక్కల్ మండలం తెలంగాణ రెండో రోజు శనివారం జగద్గురు రామానంద నరేంద్ర చార్య భక్తులను ఉద్దేశించి మార్గదర్శనం చేశారు. మన ధర్మం సాంప్రదాయం ప్ర కారం గురువే దైవంగా భావించి భక్తి చేస్తూ మోక్షం పొందాలని భగవద్గీత జ్ఞానేశ్వర్ మహారాజ్‌లు గురవే దేవుడిగా భావించారని గుర్తు చేశారు. మీ జీవితంలో గురువును చేసుకునే ముందు సద్గురు పేరులో సామర్థ్యం వాణిలో సామర్థ్యం. శక్తిలో సామర్థ్యం ఉన్న సద్గురువు వద్ద దీక్ష తీసుకుని జీవితం ధన్యం చేసుకోవాలని సూచించారు. గురు దీక్ష తీసుకున్న వారు జీవితంలో సుఖం వచ్చినప్పుడు సంతోషం, దుఃఖం వచ్చినప్పుడు బాధ పడవద్దని ఇదే గురువు పరీక్ష కాబట్టి గురు మార్గంలో ఉన్నవారు జీవితంలో సుఖపడగలరని పేర్కొన్నారు. సంత నాందేవ్ మహారాజ్ ఇచ్చిన సందేశం ప్రకారం గురువు చేసుకుంటేనే జీవితం ధన్యమని లేకపోతే జీవితమే వ్యర్థమని పేర్కొన్నారు. జగద్గురు రామానంద నరేంద్ర చార్య జీవి దర్శించుకోవటానికి జహీరాబాద్ మాజీ ఎంపీ బీబీ పటేల్, జుక్కల్ మాజీ శాసనసభ్యులు అరుణతార, హనుమంత్ షిండే వచ్చారు. మహారాష్ట్ర, కర్ణాటక తెలంగాణ రాష్ట్రాల నుంచి ఉపపీఠానికి వేలాది మంది భక్తులు తరలివచ్చి జగద్గురువు దర్శనం చేసుకున్నారు. ప్రతి మూడు నెలలకు ఒకసారి జగద్గురు తెలంగాణ ఉప పీఠానికి వచ్చి భక్తులకు మార్గదర్శనం చేస్తారు.

కౌలాస్ నాలా గేట్లు మూసివేత

జుక్కల్, సెప్టెంబరు 13 (ఆంధ్రజ్యోతి): జుక్కల్ మండలం కౌలాస్ నాలా గేట్లు మూసి వేసినట్లు ప్రాజెక్టు అధికారులు తెలిపారు. ప్రాజెక్టు ఎక్కువ భాగం నుండి ఇన్‌ఫ్లో లేకపోవడంతో అవుట్ ఫ్లో నిలిపివేసినట్లు అధికారులు తెలిపారు. రైతులు వాగుల వెంట ఉన్న పొలాలు పనులు చేసుకోవచ్చని వారన్నారు. ఇకముందు భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున ప్రాజెక్టులో ఒక నీరు ఇన్‌ఫ్లో వస్తే ఉన్నత అధికారులకు సమాచారం ఇచ్చి అవుట్ ఫ్లో చేస్తామని అధికారులు తెలిపారు.

మద్నూర్ డిగ్రీ కళాశాలలో స్పాట్ అడ్మిషన్లు

మద్నూర్, సెప్టెంబరు 13 (ఆంధ్రజ్యోతి): మద్నూర్ మండల కేంద్రంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో 15, 16వ తేదీలలో స్పాట్ అడ్మిషన్లు నిర్వహిస్తున్నట్లుగా కళాశాల ప్రిన్సిపాల్ కె.అశోక్ తెలిపారు. విద్యార్థులు తమ ఒరిజినల్ సర్టిఫికెట్లతో కళాశాలకు వచ్చి స్పాట్ అడ్మిషన్లు పొందాలని ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

మరో బ్యాంకు ఏర్పాటు చేయండి సారూ



పెద్దకొడప్‌గల్‌లో గల కెనరా బ్యాంకు

పెద్దకొడప్‌గల్, సెప్టెంబరు 13 (ఆంధ్రజ్యోతి): కామారెడ్డి జిల్లా ఏర్పడిన తర్వాత మండలాల పునర్విభజన జరిగి కొత్త మండలాలు ఏర్పడ్డాయి. ఇలా ఏర్పడిన మండలాలలో పెద్ద కొడప్‌గల్ మండలం ఒకటి. ఇటు సంగా రెడ్డి జిల్లాకు, అటు కర్నాటక రాష్ట్రంకు దగ్గరలో ఈ మండలం ఉంది. ఈ మండలంలో ప్రజలకు బ్యాంక్ సేవలు అందించేందుకుగాను గతంలో సిండికేట్ బ్యాంక్‌ను అధికారులు ఏర్పాటు చేశారు. అనంతరం జరిగిన పరిణామ క్రమంలో సిండికేట్ బ్యాంక్ కెనరా బ్యాంక్‌గా రూపాంతరం చెందింది. ఈ కెనరా బ్యాంక్ పరిధిలో పిట్లం మండలంలోని గోద్మెగాం, కారెగాం,చిన్న కొడప్‌గల్, ధర్మారం, అల్లాపూర్, బుర్నాపూర్ గ్రామాలతో పాటు పెద్ద కొడప్‌గల్ మండలంలోని మెజారిటీ గ్రామాలకు కెనరా బ్యాంక్ ద్వారా సేవలు అందుతున్నాయి. మహిళా సంఘాలకు రుణాలతో పాటు, రైతులకు పంట రుణాలు, వ్యాపారస్తులకు కావాల్సిన సేవలను బ్యాంక్ అధికారులు ఖాతాదారులకు అందిస్తున్నారు. అయితే సుమారుగా 25 గ్రామాలకు పైగా ఖాతాదారులకు సేవలు అవసరం ఉండటంతో బ్యాంక్‌లో ఎప్పుడు రద్దీ ఉంటుంది. మరీ ముఖ్యంగా రైతు భరోసా నిధులు విడుదల, పీఎం కిసాన్ మోడీ నిధులు జమ, పంట రుణాల రెన్యువల్ సమయంలో బ్యాంకులో ఇసుకేస్తే రాలనంత జనం ఉంటుంది. ఇక దీంతో పాటుగానే విద్యార్థులకు స్కాలర్‌షిప్ కోసం అవసరమైన ఖాతాలు, ఇతరులకు అవసరమైన ఖాతాలు కొత్తగా ప్రారంభించాలంటే సిబ్బందికి తలకు మించిన భారం అవుతుందని సిబ్బంది వాపోతున్నారు. ఇకనైనా అధికారులు పెద్ద కొడప్‌గల్‌లో మరో వాణిజ్య బ్యాంక్ ఏర్పాటుచేసేలా చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

కస్తూర్బా విద్యాలయాల్లో పెంచిన కాస్మెటిక్ చార్జీలు

- 6, 7 తరగతులకు రూ.175
- 8 నుంచి ఇంటర్ వరకు రూ.275
- జిల్లాలో 19 కేజీబీవీ విద్యాలయాల్లో 5,671 మంది విద్యార్థినులు


మద్నూర్ కేజీబీవీ విద్యాలయం

మద్నూర్, సెప్టెంబరు 13 (ఆంధ్రజ్యోతి) : కస్తూర్బా గాంధీ బాలికల విద్యార్థినులకు కాస్మెటిక్ చార్జీలు ఇక నుంచి మూడు నెలలకు ఒకసారి ఇవ్వనున్నారు. ప్రభుత్వం గత ఏడాది ఈ చార్జీలను పెంచింది. రెండేళ్లుగా నెలకు రూ. 100 చెల్లించే వారు. సబ్బులు, నూనె, టూత్ పేస్ట్, రిబ్బన్లు తదితర కొనుగోలు కోసం ఆ డబ్బులు సరిపోవడం లేదనే విమర్శలు రావడంతో ప్రభుత్వం గత ఏడాది 6, 7 తరగతులవిద్యార్థినులకు రూ.175, 8 నుంచి ఇంటర్ వరకు విద్యార్థినులకు రూ.275 పెంచి ఉత్తర్వులు జారీ చేసింది. ఈ విద్యా సంవత్సరం జూన్, జూలై, ఆగస్టు నెలకు సంబంధించి కాస్మెటిక్ చార్జీలు అందాల్సి ఉంది.

● **ఖాతాలు లేక ఇబ్బందులు**

కామారెడ్డి జిల్లా వ్యాప్తంగా 19 కస్తూర్బా గురుకులాలు ఉండగా అందులో 5,671 మంది విద్యార్థినులు చదువుకుంటున్నారు. డబ్బుల చెల్లింపున కు సంబంధిత వెబ్‌సైట్‌లో 4,572 మంది విద్యార్థినుల వివరాలు అప్‌లోడ్ చే శారు. మిగతా వారి వివరాలు అప్‌లోడ్ చేయాల్సి ఉంది. పలువురు విద్యార్థినులకు బ్యాంకు ఖాతాలు లేకపోవడం ఇంకొందరివి ఆధార్ కార్డులో పేర్లు తప్పులుగా ఉండటం కారణంగా వివరాలు అప్‌లోడ్ చేయడంలో జాప్యం జరుగుతుంది. నిధులు విడుదలకాగానే విద్యార్థినుల ఖాతాలో డబ్బులు జమ చేయనున్నారు.

● **కేజీబీవీలో కొత్తగా వచ్చిన వారి వద్ద వివరాలు లేకపోవడంతో అప్‌లోడ్‌లో జాప్యం**

కాస్మెటిక్ ఛార్జీలకు సంబంధించి ఇప్పటికే వెబ్‌సైట్‌లో 4,572 మంది విద్యార్థినుల వివరాలు అప్‌లోడ్ చేశాం. మిగతా వారిని వెబ్‌సైట్‌లో అప్‌లోడ్ చేయాల్సి ఉంది. కొందరికి బ్యాంకు ఖాతాలు లేకపోవడంతో తెరిపిస్తున్నాం. మరికొందరి పేర్లు సరిగ్గా లేనందున సరి చేసి త్వరలోనే అప్‌లోడ్ చేసేలా చర్యలు తీసుకుంటాం - సుకన్య, జీసీడీవో, కామారెడ్డి

భారీ వర్షాలతో కంది పంటకు నష్టం


సోయాలో ఎండిన కంది పంట

జుక్కల్, సెప్టెంబరు 13 (ఆంధ్రజ్యోతి): మండలంలో వివిధ గ్రామాల్లో ఖరీఫ్ సీజన్‌లో రైతులు సాగుచేసిన సోయా పంటలో అంతర్ పంటగా కంది పంట సాగు చేస్తారు. సెప్టెంబర్ నెలలో భారీ వర్షాలు కురవడంతో పంట పొలాల్లో నీరు నిలియి ఉండి కంది మొక్కలు ఎదగకుండా పోతున్నాయి. జుక్కల్ మండలంలో రైతులు ప్రతీ సంవత్సరం మెట్ట నల్లరేగడి భూముల్లో సోయా పంటతో కలిపి కంది పంట సాగు చేస్తారు. వర్షాలు ఎక్కువ కావడంతో కంది పంటకు నీరు పట్టి మొక్కలు చనిపోతున్నాయని రైతులు ఆందోళన చెందుతున్నారు. పంటలు సాగు చేయడానికి రైతులు పెట్టుబడులు పెట్టి లాభాల వస్తాయనుకుంటే రైతుల ఆశలు ఆవిరి అయినట్టు రైతులు పేర్కొన్నారు. నల్లరేగడి భూములకు వర్షాలు తక్కువగా కురిసి అడపాదడపా తక్కువ వర్షాలు కురిస్తే కంది పంట పుష్కలంగా పెరిగే అవకాశం ఉంది కొందరు రైతు లు భూములను లీజుకు తీసుకొని సోయ పండుతో పాటు కంది పంట సాగు చేసుకున్నారు. చేతికి వచ్చే కంది పంట వర్షాలు ఎక్కువ కావడంతో మొక్కలు చనిపోతున్నాయి. జుక్కల్ మండలంలో రైతులు ఆరుతడి పంటలు ఎక్కువగా సాగు చేస్తారు. పత్తి, సోయా, కంది, మిర్చి వివిధ పంటలు సావు చేసి లాభాలు పొందుతారు. ప్రస్తుతం కురుస్తున్న వర్షాలకు రైతులు దిగులు చెందుతున్నారు. వర్షాలు విపరీతంగా కురవడంతో పంట పొలాల్లో నీరు నిలువ అధికంగా ఉంటుంది. దీంతో సోయా పత్తి పంటలు పెరగడం లేదని రైతులు దిన దినం దిగులు చెందుతున్నారు. గత ఏడాది కంటే ప్రస్తుత ఏడాది వర్షాలు ఎక్కువగా నమోదు కావడంతో పంటలు అభివృద్ధి చెందడం లేదని రైతులు ఒకరితో మరొకరు చెప్పుకుంటున్నారు. భూమి లీజు తీసుకున్న రైతులు పెట్టిన పెట్టుబడి వచ్చే అవకాశాలు లేనందున భూమి లీజు డబ్బులు నష్టపోవాల్సి వస్తుందని కౌలు రైతులు దిగులు చెందుతున్నారు. ప్రభుత్వ వ్యవసాయ అధికారులు పంట పొలాలను పర్యటించి పంటలు నష్టపోయిన రైతులను గుర్తించి పరిహారం చెల్లించాలని రైతులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

నిజాంసాగర్‌కు కొనసాగుతున్న వరద

● రెండు గేట్ల ద్వారా 14.567 క్యూసెక్కుల నీరు మంజీరా నదిలోకి..


నిజాంసాగర్ 2 గేట్లు ఎత్తి విడుదల చేస్తున్న దృశ్యం

నిజాంసాగర్, సెప్టెంబరు 13 (ఆంధ్రజ్యోతి): ఎగువ ప్రాంతం నుంచి నిజాంసాగర్ ప్రాజెక్టులోకి వరద నీరు వచ్చి చేరుతూనే ఉంది. శనివారం నాటికి నీటిపారుదల శాఖ అధికారులు వీఆర్ సెంబర్-5లోని నాలుగు గేట్లు కొనసాగినప్పటికీ రెండు గేట్లను మూసి వేసి, రెండు గేట్ల ద్వారా నీటిని మంజీరా నదిలోనికి విడుదల చేస్తూ ఉన్నారు. ఆదివారం నుంచి నిజాంసాగర్ ప్రాజెక్టులోనికి ఎగువ నుంచి వరద నీరు వస్తూ ఉండటంతో అధికారులు క్రమేపిన వరద గేట్లను ఎత్తి నీటిని విడుదల చేస్తూనే ఉన్నారు. ఎగువ ప్రాంతం నుంచి వరద నీరు తగ్గుముఖం పట్టడంతో ప్రాజెక్టులోని రెండు గేట్లను కొనసాగిస్తూనే ఉన్నారు. నిజాంసాగర్ ప్రాజెక్టు 17.802 టీఎంసీలనీటి సామర్థ్యానికిగాను 17.441 టీఎంసీల నీటి సామర్థ్యాన్ని నిలువ చేస్తున్నారు. ప్రాజెక్టు ఆయకట్టు కింద ఏడాది వర్షకాలం యాసంగి సాగుకు ఢోకా లేదని అధికారులు ప్రాజెక్టు ఆగస్టు మొదటి, మూడో వారంలోనే కురిసిన భారీ వర్షాలకు నిండిపోయింది. దీంతో ఆయకట్టు రైతుల ఆశలు చిగురిస్తూనే ఉన్నాయి. వచ్చే యాసంగిలో వరి సాగు లక్ష్యాన్ని మించి సాగు చేసేందుకు ప్రణాళిక సిద్ధం చేస్తున్నారు. వర్షాకాలంలో సాగు చేసిన వరి పైరుకు యూరియా కొరత ఉండటంతో రైతులు ఇబ్బందులు పడుతున్నారు.

శిథిలావస్థలో పశు వైద్య శాలలు

● ఇబ్బందుల్లో వైద్య సిబ్బంది


నసురుల్లాబాద్‌లో శిథిలావస్థకు చేరిన పశువైద్యశాల

బీర్కూర్, సెప్టెంబరు 13 (ఆంధ్రజ్యోతి): బీర్కూర్, నసురుల్లాబాద్ మండల కేంద్రంల్లోని పశువైద్య శాలలు పూర్తిగా శిథిలావస్థకు చేరుకున్నాయి. సుమారు 50 ఏళ్ల క్రితం నిర్మించిన పశు వైద్యశాలలు కాలక్రమేనా శిథిలావస్థకు చేరుకుని ఎప్పు డు కూలుతాయో తెలియని పరిస్థితి దాపురించింది. దీంతో ఆ భవనాల్లో వైద్య సిబ్బంది ఇబ్బందులు పడుతున్నారు. ప్రతీ వర్షాకాలంలో భవనాలు ఊరుస్తుండడంతో వైద్యశాలల్లోని ఫర్నిచర్, రికార్డులు, మందులు తడిసి ముద్దవుతున్నాయి. చేసేది ఏం లేక వైద్య సిబ్బంది ఎలాగోలా పశువులకు వైద్య సేవలు అందిస్తూ నెట్టుకొస్తున్నారు. గ్రామీణ ప్రాంతాల్లో పశువులకు నాణ్యమైన వైద్య సేవలు అందించాలనే ఉద్దేశ్యంతో 50 ఏళ్ల క్రితం అప్పటి ప్రభుత్వం బీర్కూర్, నసురుల్లాబాద్ మండల కేంద్రంలలో పశు వైద్య శాలలను నిర్మించింది. కాలక్రమేనా భవనాలు శిథిలావస్థకు చేరుకున్నా యి. అప్పటి నుంచి ఇప్పటి వరకు భవనాలు మరమ్మత్తులకు నోచుకోలేక కూలే పరిస్థితి దాపురించింది. దీనికి తోడు సిబ్బంది కొరత కూడా ఉంది. పశువులకు సకాలంలో వైద్య సేవలు అందడంలేదని పాడి రైతులు ఆరోపిస్తున్నారు. ప్రభుత్వం పశు వైద్యంపై చిన్న చూపు చూపుతుందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం వెంటనే స్పందించి పశు వైద్య శాలలను కొత్తగా నిర్మించి పాడి పరిశ్రమకు చేయూతను అందించాలని రైతులు కోరుతున్నారు.

కొండెక్కుతున్న కొబ్బరి ధర

- ఆందోళన చెందుతున్న వినియోగదారులు


దుకాణంలో అమ్మేందుకు సిద్ధంగా ఉన్న కుడుకలు


ఆటోలో దుకాణాలకు సరఫరా చేస్తున్న కొబ్బరి కాయ సంచులు

పెద్దకొడప్‌గల్, సెప్టెంబరు 13 (ఆంధ్రజ్యోతి): మూడు, నాలుగు నెలలుగా కొబ్బరి ధరలు రోజురోజుకు కొండెక్కుతూనే ఉన్నాయి. శ్రావణ మాసానికి ముందుగానే కొబ్బరి ధరలు ప్రియం కాగా నేటికి ధరలు రోజు రోజుకు పైకే చేరుకుంటున్నా యి. తెలంగాణ రాష్ట్రానికి ప్రధానంగా కొబ్బరితో పాటు, కొబ్బరి ఉత్పత్తులు ఆంధ్ర నుంచి దిగుమతి అవుతుంటాయి. ఆంధ్ర లో కొబ్బరి ఉత్పత్తులకు అంతరాయం కలగడంతో అక్కడి నుండి దిగుమతులు తక్కువ అయ్యాయి. దీంతో గత నాలుగు నెలల నుంచి కొబ్బరికాయలతో పాటు వాటి ఉత్పత్తుల ధరలు అమాంతంగా పెరుగుతున్నాయి. గత నాలుగు నెలలకిందట ఒక కొబ్బరి కాయ రిటేల్ ధర 20 లోపే ఉండగా, ప్రస్తుతం ఒక కాయ ధర 35 రూపాయలకు చేరింది. అంటే గత నాలుగు నెలల కాలంలో ధర రెండింతలుగా మారింది. ఇక ఎండు కొబ్బరి ధర నాణ్యతను బట్టి గతంలో రూ.150 నుంచి రూ.200 ఉండగా, ప్రస్తుతం రూ.350 నుంచి రూ. 400లకు చేరింది. వీటితో పాటుగా కొబ్బరి నూనె ధరలు కూడా రెట్టింపుగా మారాయి. 100 ఎంఎల్ ధర రూ.40 ఉండగా, ప్రస్తుతం రూ.60లకు చేరింది. హోల్‌సేల్ దుకాణాల నుంచి 50 కాయల సంచి ధర గతంలో రూ.800 ఉండగా, ప్రస్తుతం 15 వందల రూపాయలకు చేరింది. దీంతో రిటేల్ దుకాణాలలో ఒక కాయ ధర రూ. 35గా వ్యాపారులు విక్రయిస్తున్నారు. రోజురోజుకు కొబ్బరికాయ ధరలు అమాంతంగా పెరుగుతుండటంతో వినియోగదారులు ఆందోళన చెందుతున్నారు. ఆంధ్ర ప్రాంతంలో కొబ్బరి పంట సరిగ్గా పండకపోవడంతో పాటు, దిగుబడి తక్కువ రావడంతో ఈ పరిస్థితి ఏర్పడిందని వ్యాపారులు పేర్కొంటున్నారు. కొబ్బరి ఉత్పత్తులైన కొబ్బరి పొడి, చీపుర్ల ధరలు ఆకాశానికి చేరడంతో అవి ఎప్పుడు కిందికి దిగుతాయోనని వినియోగదారులు ఎదురుచూస్తున్నారు.

శ్రీవారిని దర్శించుకున్న పోచారం


టీటీడీలో శ్రీవారిని దర్శించుకుంటున్న ఎమ్మెల్యే పోచారం

బీర్కూర్, సెప్టెంబరు 13 (ఆంధ్రజ్యోతి): మండలంలోని తిమ్మాపూర్ గ్రా మ సమీపంలోని తెలంగాణ తిరుమల దేవస్థానంలో కొలువు దీరిన కలియుగ ప్రత్యక్ష దైవం శ్రీ వెంకటేశ్వర స్వామి వారిని శనివారం రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు, ఎమ్మెల్యే పోచారం శ్రీనివాసరెడ్డి దర్శించుకున్నారు. శ్రీవారికి, అమ్మవార్లకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఎమ్మెల్యేతో పా టు ఆలయ ధర్మ కర్తలు శంభురెడ్డి, మాజీ డీసీసీబీ ఛైర్మన్ శ్రీ పోచారం భాస్కర్ రెడ్డిలు పూజలు నిర్వహించారు. ఇదిలా ఉండగా బోధన్ పట్టణం ఆచన్ పల్లికి చెందిన కామేపల్లి ప్రశాంత్, ప్రవళిక దంపతులు టీటీడీకి రూ.లక్షా 11 వేల 111 విరాళం ఆలయ ధర్మకర్త పోచారం శ్రీనివాసరెడ్డికి అందచేశారు. ఆలయ సన్నిధిలో మహా అన్నదానం నిర్వహించారు. భక్తులు పెద్ద సంఖ్యలో ఆలయానికి తరలి వచ్చి స్వామి వారిని అమ్మ వార్లను దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.

ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో రేపు మహా ధర్నా


డోంగ్లిలో మాట్లాడుతున్న ఎమ్మార్పీఎస్ నాయకులు

మద్నూర్, సెప్టెంబరు 13 (ఆంధ్రజ్యోతి): కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 22 నెలలు గడిచినా వికలాంగులకు ఇస్తామన్న ఆరు వేలు, వృద్ధులకు, వితంతువులు చేయూత పెన్షన్ దారులకు ఇస్తామన్న నాలుగు వేల పెన్షన్‌ను కాంగ్రెస్ ప్రభుత్వం ఇవ్వడం లేదని, అందుకు నిరసనగా ఈనెల 15న తహసీల్దార్ కార్యాలయంలో మహా ధర్నా కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు ఎంఆర్పీయస్ కామారెడ్డి జిల్లా ఇన్‌చార్జి మంథని సామ్యేల్ మాదిగ అన్నారు. శనివారం డోంగ్లీ మండల కేంద్రంలో విలేకరులతో మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం అనుసరిస్తున్న మొండి వైఖరికి నిరసనగా ఈ నెల 15న బాధితులైన వికలాంగుల చేయూత పెన్షన్ దారులతో తహసీల్దార్ కార్యాలయాలను ముట్టడిస్తామని హెచ్చరించారు. అదేవిదంగా ఆదివారం రోజున నాందేడ్ జిల్లా దెగ్లూర్‌కు సామాజిక ఉద్యమ నేత మంద కృష్ణ మాదిగ విచ్చేస్తున్నారని సభను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు పెద్దబూరి గంగారాం మాదిగ, మండల అధ్యక్షులు గౌడె యాదవ్ మాదిగ, మారుతి గైక్వాడ్, హన్మంతు, రాహుల్, శివాజీ, చాందు, భీం రావ్, అరవింద్, తుకారాం పాల్గొన్నారు.

సీఎం చిత్రపటానికి క్షీరాభిషేకం


మొగ గ్రామంలో సీఎం, ఎమ్మెల్యే చిత్ర పటాలకు పాలతో అభిషేకం చేస్తున్న గ్రామస్థులు

మద్నూర్, సెప్టెంబరు 13 (ఆంధ్రజ్యోతి) : డోంగ్లి మండలం మొగ గ్రామంలో అభివృద్ధి పనులకు జుక్కల్ శాసనసభ్యుడు తోట లక్ష్మీకాంతరావు రూ. 75 లక్షల నిధులు విడుదల చేయించడంతో గ్రామస్తులు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మీకాంతరావు చిత్రపటాలకు శనివారం పాలతో అభిషేకం చేశారు. ఈ సందర్భంగా మద్నూర్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ పరమేష్ పటేల్ మాట్లాడుతూ మొగ గ్రామం నుంచి మద్నూర్ వెళ్లటానికి రోడ్డు నిర్మాణం కోసం 30 లక్షలు, గ్రామంలో సిసి రోడ్ల నిర్మాణానికి 35 లక్షలు, కాలువ నిర్మాణానికి 10 లక్షలు మంజూరు చేసిన ఎమ్మెల్యేకు ధన్యవాదాలు తెలిపారు. మొగ గ్రామంలో ఉన్న సమస్యల గురించి ఎమ్మెల్యేకు విన్నవించగా వెంటనే నిధులు మంజూరు చేయించారని పేర్కొన్నారు. నియోజకవర్గం అభివృద్ధిలో ముందుకెళ్తుందని కొనియాడారు.

మధ్యాహ్న భోజన కార్మికురాలికి
ఆర్థిక సహాయం అందజేత



ఆర్థిక సహాయం అందజేస్తున్న జిల్లా విద్యాశాఖ అధికారి

నిజామాబాద్ కల్చరల్, సెప్టెంబరు13 (ఆంధ్రజ్యోతి): అమ్రాద్ గ్రామంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో మధ్యాహ్న భోజన కార్మికురాలిగా పనిచేస్తున్న లలితకు జిల్లా విద్యాశాఖ అధికారి అశోక్ ఆర్థిక సహాయం అందజేశారు. శనివారం ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న ఆమెను జిల్లా విద్యాశాఖ అధికారి, ఏఐటీయూసీ రాష్ట్ర కార్యదర్శి ఓమయ్య, మధ్యాహ్న భోజనం పథకం వర్కర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి చక్రపాణి పరామర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మధ్యాహ్నం వంట చేసేటప్పుడు కుక్కర్ పేలి తీవ్ర గాయాలు పాలైన లలితను పరామర్శించడంతో పాటు ఆర్థిక సహాయం అందజేయడం జరిగిందని అన్నారు. వంట చేసేటప్పుడు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. కార్మికులకు ఇన్సూరెన్స్, ప్రమాద నష్టపరిహార బీమా అమలు చేయాలని ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపాలని యూనియన్ నాయకులు కోరారు.

బాధిత కుటుంబానికి పరామర్శ



బాధిత కుటుంబాన్ని పరామర్శిస్తున్న విఠల్‌రావు

ఇందల్వాయి, సెప్టెంబరు 13 (ఆంధ్రజ్యోతి): ప్రముఖ దినపత్రికలో పనిచేస్తున్న సీనియర్ జర్నలిస్ట్ నారాయణ ఇటీవల మృతి చెందిన విషయం తెలిసిందే. ఆయన మృతి వార్త తెలుసుకున్న మాజీ జెడ్పీ చైర్మన్ దాదన్నగారి విఠల్‌రావు శనివారం బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. అధైర్యపడవద్దని కుటుంబానికి అండగా ఉంటామని బరోసా కల్పించారు. పరామర్శించిన వారిలో నవీపేట మాజీ సర్పంచ్ శ్రీనివాస్, ఒడ్డెం నర్సయ్య, తదితరులు ఉన్నారు.

ఉదయభానును కలిసిన జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు



జాతీయ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడిని కలిసిన జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు

సుభాష్‌నగర్, సెప్టెంబరు 13 (ఆంధ్రజ్యోతి): జాతీయ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఉదయభాను చిబ్‌ను నిజామాబాద్ జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు విపుల్‌గౌడ్ మర్యాదపూర్వకంగా కలిశారు. శనివారం హైదరాబాద్‌లోని గాంధీ భవన్‌లో యూత్ కాంగ్రెస్ సమీక్ష సమావేశంలో జాతీయ అధ్యక్షుడు ఉదయభాను చిబ్, పీసీసీ అధ్యక్షుడు మహేష్‌కుమార్‌గౌడ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా జాతీయ అధ్యక్షుడు ఉదయభాను చిబ్‌ను జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు విపుల్‌గౌడ్ ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు శివచరణ్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శులు విక్కియాదవ్, నరాల నిహార్, వెంకటరామారావు, రఘునాథ్, వివిధ అసెంబ్లీల అధ్యక్షులు బైండ్ల ప్రశాంత్, చరణ్‌గౌడ్, మోయిన్, తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే భూపతిరెడ్డిని సన్మానించిన
మోటాడిరెడ్డి సంఘ నాయకులు



ఎమ్మెల్యేను సన్మానిస్తున్న మోటాడిరెడ్డి సంఘ నాయకులు

మోపాల్, సెప్టెంబరు 13 (ఆంధ్రజ్యోతి): మోపాల్ మండలం మోటాడిరెడ్డి సంఘం నూతన కార్యవర్గాన్ని శనివారం ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా గుడి ప్రవీణ్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి డి.మహేందర్‌రెడ్డి, కోశాధికారిగా అంగలి రవీందర్‌రెడ్డి, పాలకవర్గం సభ్యులను ఎన్నుకున్నారు. నవీన్‌రెడ్డి, సూర్యరెడ్డి, సాయరెడ్డి, సాయరెడ్డి, పృథ్వీరెడ్డి, ప్రవీణ్‌రెడ్డి ఆధ్వర్యంలో ఈ నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. అనంతరం నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే భూపతిరెడ్డిని క్యాంప్ కార్యాలయంలో మర్యాధపూర్వకంగా కలిసి సన్మానించారు.

నానో యూరియా వాడకాన్ని పెంచాలి



రికార్డులను తనిఖీ చేస్తున్న వ్యవసాయ అధికారి గోవింద్

ఇందల్వాయి, సెప్టెంబరు 13 (ఆంధ్రజ్యోతి): రైతులు భవిష్యత్తులో నానో యూరియా వాడకాన్ని పెంచాలని జిల్లా వ్యవసాయ అధికారి గోవింద్ అన్నారు. డిచ్‌పల్లి మండలంలోని బర్ధిపూర్ వ్యవసాయ సహకార సంఘాన్ని శనివారం సందర్శించారు. యూరియా నిల్వలపై అధికారులతో సమీక్ష నిర్వహించారు. భవిష్యత్తులో నానో యూరియా వాడకాన్ని పెంచాలని రైతులకు అవగాహన కల్పించాలని కార్యదర్శికి సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి గోవింద్, సొసైటీ కార్యదర్శి, సిబ్బంది పాల్గొన్నారు.

త్వరలో నిజామాబాద్‌కు వందే భారత్ రైలు

» ఎంపీ అర్వింద్ ధర్మపురి



చాంబర్ ఆఫ్ కామర్స్ ప్రమాణస్వీకారంలో మాట్లాడుతున్న అర్వింద్

సుభాష్‌నగర్, సెప్టెంబరు 13 (ఆంధ్రజ్యోతి): నిజామాబాద్ జిల్లాకు త్వరలో వందే భారత్ రైలు ప్రవేశపెట్టడానికి చర్యలు తీసుకుంటున్నట్లు నిజామాబాద్ ఎంపీ అర్వింద్ ధర్మపురి అన్నారు. శనివారం జిల్లా కేంద్రంలోని ఓ ప్రైవేటు హోటల్‌లో నిజామాబాద్ చాంబర్ ఆఫ్ కామర్స్ నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకారోత్సవానికి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ జిల్లాకు వందే భారత్ రైలు మంజూరు కోసం రైల్వే మంత్రిత్వ శాఖకు వినతులు అందించానని తెలిపారు. జిల్లా కేంద్రంలో రైల్వే బైపాస్ నిర్మాణం జరుగుతుందని తెలిపారు. 2015లో ఆదిలాబాద్ - నిజామాబాద్ రైల్వేలైన్‌పై అప్పటి సీఎం కేసీఆర్ సంతకం చేయలేదని గుర్తుచేశారు. కేంద్ర ప్రభుత్వ సొంత నిధులతో సంబంధిత రైల్వే లైన్ పూర్తి చేయనున్నట్లు తెలిపారు. జిల్లాతో ఉన్న వ్యాపార వాణిజ్య సంబంధాల నేపథ్యంలో కేంద్ర మంత్రిత్వశాఖ ద్వారా జిల్లాలో ఇండస్ట్రీయల్ కారిడార్ ఏర్పాటుకు ప్రయత్నాలు చేస్తున్నట్లు తెలిపారు. జిల్లాలో అతి పెద్ద వ్యాపార వాణిజ్య రంగాలను ప్రోత్సహించేందుకు కేంద్రంతో మాట్లాడి నిధులు తెచ్చేందుకు కృషి చేస్తానని తెలిపారు. ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చి వ్యాపారులకు అన్ని విధాలుగా సహకరిస్తానని తెలిపారు. అనంతరం నూతన ఛాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షుడిగా రాజు, కార్యదర్శిగా శ్రీనివాస్‌రావుల చేత ప్రమాణస్వీకారం చేయించారు. కార్యక్రమానికి విశిష్టఅతిథులుగా నుడా చైర్మన్ కేశ వేణు, మాజీ ఎమ్మెల్యే ఆకుల లలిత, చాంబర్ ఆఫ్ కామర్స్ ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

అవయవ దానం గొప్ప విషయం: రూరల్ ఎమ్మెల్యే

» రూరల్ ఎమ్మెల్యే భూపతిరెడ్డి



రాజేష్ కుటుంబ సభ్యులతో మాట్లాడుతున్న భూపతిరెడ్డి

ఇందల్వాయి, సెప్టెంబరు13 (ఆంధ్రజ్యోతి): అవయవ దానం చేయడం గొప్ప విషయమని నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే భూపతి రెడ్డి అన్నారు. డిచ్‌పల్లి మండలం ధర్మారం గ్రామానికి చెందిన బుర్ర రాజేష్‌గౌడ్ మరణించిన అనంతరం ఆయన అవయవాలు మరొకరికి దానం చేయడాన్ని ఎమ్మెల్యే అభినందించారు. శనివారం బుర్ర రాజేష్ గౌడ్ కుటుంబ సభ్యులను పరామర్శించి వారి కుటుంబానికి అండగా ఉంటామని ఎమ్మెల్యే భూపతిరెడ్డి అన్నారు. సంస్మరణ సభలో ఎమ్మెల్యే భూపతిరెడ్డి పాల్గొన్నారు. ముందుగా రాజేష్ చిత్రపటానికి ఎమ్మెల్యే పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మనిషి మరణం తర్వాత ఆ అవయవాలు మరొకరికి జీవితాన్ని ఇస్తాయని ఆలోచించి దానం చేయడం గొప్ప నిర్ణయమని అన్నారు. కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ ముప్పగంగారెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు పోలసాని శ్రీనివాస్, సీనియర్ నాయకులు వాసు బాబు, ధర్మ గౌడ్, శ్యామ్‌సన్, కార్యకర్తలు తదితరులున్నారు.

సమ్మెను పరిష్కరించి కాలేజీల బంద్‌ను నివారించాలి



మాట్లాడుతున్న పీడీఎస్‌యూ కార్యదర్శి

సుభాష్‌నగర్,సెప్టెంబరు13 (ఆంధ్రజ్యోతి): ఫీజు బకాయిల కోసం కాలేజీ యాజమాన్యాలు తలపెట్టిన సమ్మెను పరిష్కరించాలని పెండింగ్‌లో ఉన్న ఫీజు రీయంబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్ బకాయిలను వెంటనే విడుదల చేయాలని పీడీఎస్‌యూ జిల్లా కార్యదర్శి కర్కగణేష్ డిమాండ్ చేశారు. జిల్లా కేంద్రంలోని కోటగల్లిలోగల ఎన్ఆర్ భవన్‌లో శనివారం విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈనెల 15 నుంచి ప్రైవేటు కార్పొరేట్ ఇంజనీరింగ్, డిగ్రీ, పీజీ, ఫార్మసీ కళాశాలలకు రాష్ట్ర ప్రభుత్వం ఫీజు బకాయిలు విడుదల చేయకపోవడంతో కళాశాలలు మూసివేస్తామని యాజమాన్యాలు ప్రకటించాయని అన్నారు. కాలేజీల బంద్ వల్ల విద్యార్థులు తీవ్రంగా నష్టపోతారని అన్నారు. ప్రభుత్వం ప్రైవేటు కాలేజీల మధ్య విద్యార్థులు బలవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఫీజుల బకాయిలతో విద్యార్థుల చదువులు పూర్తి చేసిన ప్రైవేటు యాజమాన్యాలు ధృవపత్రా లు ఇవ్వడం లేదన్నారు. దీంతో పేద మధ్యతరగతి విద్యార్థులు పైచదువులు, ఉద్యోగ అవకాశాలను కోల్పోతున్నారని అన్నారు. వెంటనే రాష్ట్ర ప్రభుత్వం కళాశాల యాజమాన్యాలతో చర్చలు జరిపి సమ్మెను నివారించాలన్నారు. పెండింగ్‌లో ఉన్న రీయంబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్ బకాయిలను విడుదల చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో పీడీఎస్‌యూ జిల్లా ఉపాధ్యక్షులు ఎస్‌కే అశోక్, అరుణ్, హర్షిత్, ఆధిత్య, వంశీ, తదితరులు పాల్గొన్నారు.

చంద్రశేఖర్ రెడ్డికి మాతృవియోగం

మోపాల్, సెప్టెంబరు 13 (ఆంధ్రజ్యోతి): డీసీసీబీ బ్యాంకు వైస్ చైర్మన్ బోర్గాం(పి) సొసైటీ చైర్మన్ చంద్రశేఖర్‌రెడ్డికి మాతృవియోగం కలిగింది. చంద్రశేఖర్‌రెడ్డి తల్లి గంగమ్మ శనివారం ఉదయం మరణించింది. గంగమ్మ అంత్యక్రియల్లో డీసీసీబీ బ్యాంకు చైర్మన్ రమేష్‌రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ల ఫోరం అధ్యక్షుడు ముప్పగంగారెడ్డి, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ నగేష్‌రెడ్డి, నాయకులు ఈగ సంజీవ్‌రెడ్డి, పీసీసీ డెలిగేట్ చంద్రశేఖర్‌రెడ్డితో పాటు ఆయా పార్టీల నాయకులు, ప్రజాప్రతినిధులు పాల్గొని పరామర్శించారు.

సాగుపై రైతులను చైతన్యపర్చాలి

నిజామాబాద్ కల్చరల్, సెప్టెంబరు 13 (ఆంధ్రజ్యోతి): జిల్లాలోని రైతులను ఆత్మానిధులతో చైతన్యపరిచే కార్యక్రమాలు చేపట్టాలని అఖిల భారత రైతు కూలీ సంఘం జిల్లా అధ్యక్షుడు వేల్పూర్ భూమయ్య అన్నారు. జిల్లా కేంద్రంలోని ఎన్ఆర్‌భవన్‌లో శనివారం ఏఐకేఎంఎస్ జిల్లా కార్యవర్గ సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ గత ఐదు సంవత్సరాలుగా ఆత్మాసంస్థ కార్యక్రమాలు చేపట్టడం లేదని సంస్థ ఉన్నదా లేదా అన్న అనుమానాలు రైతుల్లో కలుగుతుందని అన్నారు. సంస్థ ద్వారా రైతులను వివిధ పంటలు, వాటి సాగు వివరాలు తెలిపేందుకు గాను ఇతర ప్రాంతాలకు శాస్త్రవేత్తలను తీసుకువెళ్లి వారిని చైతన్యపరిచే శిక్షణ తరగతులు నిర్వహించాలని అన్నారు. సంస్థ ఇలాంటి కార్యక్రమాలు చేపట్టకపోవడం శోచనీయమని అన్నారు. ప్రభుత్వం ఇప్పటికైనా సంస్థ ద్వారా సాగుపై రైతులను చైతన్యపర్చాలని సూచించారు. ఈ సమావేశంలో జిల్లా ప్రధాన కార్యదర్శి సాయిరెడ్డి, ఉపాధ్యక్షుడు పరువయ్య, సాయిలు, సహాయ కార్యదర్శులు బన్సీ శ్రీనివాస్‌రెడ్డి, విఠల్, పోశన్న, తదితరులు పాల్గొన్నారు.

దేవి అమ్మవారి ప్రతిష్ఠాపన భూమిపూజ



భూమిపూజ చేస్తున్న దేవి సార్వజనిక్ సమితి ప్రతినిధులు

నిజామాబాద్ కల్చరల్, సెప్టెంబరు 13 (ఆంధ్రజ్యోతి): దేవి అమ్మవారి ప్రతిష్ఠాపన భూమిపూజను శనివారం దేవి సార్వజనిక్ సమితి ప్రతినిధులు నిర్వహించారు. స్థానిక సిర్నాపల్లి గడి వద్ద సంతోష్‌శర్మ వేదమంత్రోచ్చరణలతో భూమి పూజను జరిపించారు. ఈ సందర్భంగా సమితి అధ్యక్షుడు అంబెం సాయిలు మాట్లాడుతూ ప్రతీ సంవత్సరం దేవి నవరాత్రి ఉత్సవాలను నిర్వహించడం జరుగుతుందని అన్నారు. ఈసారి అమ్మవారిని ప్రత్యేక అలంకరణతో నెలకొల్పనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో గౌరవ అధ్యక్షుడు హరిదాసు, గుజ్జరాజేశ్వరి, లింగయ్య, ముత్తెన్న, నారాయణ, పాల్గొన్నారు.

సమగ్ర శిక్ష ఉద్యోగులకు ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలి

సుభాష్‌నగర్, సెప్టెంబరు 13 (ఆంధ్రజ్యోతి): తెలంగాణ సమగ్ర శిక్ష ఉద్యోగులకు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఇచ్చిన హామీలను నిలబెట్టుకోవాలని సమగ్ర శిక్ష ఉద్యోగుల సంఘం నాయకులు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. హన్మకొండ ఏకశిల పార్క్ వేదికగా సెప్టెంబర్ 13, 2023న పీసీసీ అధ్యక్షుడి హోదాలో వంద రోజుల్లో ప్రభుత్వం అధికారంలోకి రాగానే రెగ్యూలరైజ్ చేస్తామని హామీ ఇచ్చి అమలు చేయడం లేదన్నారు. విద్యావ్యవస్థలో కష్టపడి పనిచేస్తున్న సరైన వేతనాలు లేక ఉద్యోగ భద్రత లేక తీవ్రమైన ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని తెలిపారు. ప్రభుత్వ పెద్దలు ఆర్థిక , ఆర్థికేతర అంశాలుగా విభజించి ఆర్థిక అంశాలను మూడు నెలల్లో, ఆర్థికేతర అంశాలను 15 రోజుల్లో పరిష్కరిస్తామని హామీ ఇచ్చి సమ్మె విరమింపజేసి కేవలం రెండు మూడు అంశాలు మినహా సమస్యలకు పరిష్కార మార్గాలు చూపలేదన్నారు. సమగ్ర శిక్ష ఉద్యోగులను క్రమబద్ధీకరించి ఉద్యోగ భద్రత కల్పించాలని ఆరోగ్య కార్డు ఇవ్వాలని, రిటైర్‌మెంట్ బెనిఫిట్స్ ప్రకటించాలని డిమాండ్ చేశారు.

సాయుధ పోరాట సదస్సును విజయవంతం చేయండి

నిజామాబాద్ కల్చరల్, సెప్టెంబరు 13 (ఆంధ్రజ్యోతి): తెలంగాణ రైతాంగ పోరాట వాస్తవాలు, వక్రీకరణ అనే అంశంపై ఆదివారం జిల్లా కేంద్రంలో నిర్వహించనున్న సదస్సును విజయవంతం చేయాలని సీపీఎం జిల్లా కార్యదర్శి రమేష్‌బాబు పిలుపునిచ్చారు. శనివారం పార్టీ కార్యాలయంలో సీపీఎం రాష్ట్ర కమిటీ బుక్‌లెట్‌ను విడుదల ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ ప్రాంతంలో భూస్వాములు, జాగిర్దార్‌లు, దొరలు పేదలతో వెట్టిచాకిరి చేయించుకోవడంతో పాటు వారిపై దాడులు చేశారని అన్నారు. నాడు నిజాంకాలంలో పేదలపై దాడులను వ్యతిరేకిస్తూ వామపక్షాలు సాయుధ పోరాటం చేసిందని అన్నారు. 14న జరిగే సదస్సుకు సీపీఎం పార్టీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు అబ్బాస్, రాష్ట్ర కమిటీ సభ్యుడు ప్రసాద్‌లు హాజరవుతారని అన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు నూర్జహాన్, జిల్లా కమిటీ సభ్యులు సుజాత, రాజు, లక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

శివాజీ విగ్రహ ఏర్పాటుకు భూమి పూజ

సిరికొండ, సెప్టెంబరు 13 (ఆంధ్రజ్యోతి) : సిరికొండ మండలం పాకాల గ్రామంలో చత్రపతి శివాజీ విగ్రహాన్ని ఏర్పాటు చేయడానికి శనివారం భూమి పూజ చేశారు.పాకాల గ్రామంలో ఛత్రపతి సేనా అద్వార్యంలో గ్రామానికి చెందిన యువకులు, గ్రామ ప్రముఖులతో కలిసి శనివారం గ్రామ నడిబొడ్డున భూమి పూజ చేసినట్లు సేనా నాయకులు తెలిపారు.విగ్రహాన్ని ఏర్పాటు కోసం అన్ని ఏర్పాట్లు చేసినట్లు సేనా నాయకులు తెలిపారు.

నగరంలో నటి ఐశ్వర్య రాజేష్ సందడి

నగరంలో సినీ నటి ఐశ్వర్య రాజేష్ సందడినిజామాబాద్ కల్చరల్, సెప్టెంబరు 13 (ఆంధ్రజ్యోతి): నగరంలో సినీ నటి సంక్రాంతికి వస్తున్నాం ఫేమ్ ఐశ్వర్య రాజేష్ సందడి చేసింది. నూతన నగల షోరూంను ప్రారంభించేందుకు శనివారం నిజామాబాద్ నగరానికి సినీనటి ఐశ్వర్య రాజేష్ హాజరై సందడి చేశారు. అభిమానుల కేరింతల మధ్య షోరూంను ప్రారంభించారు. ఈ సందర్భంగా అభిమానులకు అభివాదం తెలుపుతూ సంక్రాంతికి వస్తున్నాం సినిమా పాటపై నృత్యం చేసి అలరించారు. ఆమె వెంట దిల్ రాజు కూతురు అన్షితారెడ్డి, తదితరులు ఉన్నారు.



నగలను చూపిస్తున్న హీరోయిన్ ఐశ్వర్య

హార్ట్ ఎటాక్

(5వ పేజీ తరువాయి)

మృతిచెందిన ఘటనలు ఎన్నో జరుగుతున్నాయి. శుక్రవారం మధ్యప్రదేశ్‌లో ఆర్మీలో వైద్యుడిగా సేవలు అందిస్తున్న మేజర్ విజయ్‌కుమార్ కూర్చున్న చోటే కారులోనే గుండెపోటుకు గురై మృతి చెందాడు. చెన్నైలోనూ ఓ కార్డియాలజిస్ట్ గుండెపోటుతో మృతి చెందాడు. ఇలా సెలబ్రేటీలు, క్రీడాకారులు మొదలుకొని సామాన్యుల వరకు గుండెపోటుకు గురవుతూ మరణిస్తున్న ఘటనలతో అనేక కుటుంబాలు రోడ్డున పడుతున్నాయి.

అనేక కారణాలు..

అనారోగ్యకరమైన ఆహారపు అలవాట్లు, అధికంగా ఫాస్ట్‌ఫుడ్, ప్రాసెస్డ్ ఫుడ్, ఆయిల్ ఫుడ్‌లు చిన్న వయస్సులోనే గుండెపోటుకు కారణాలు అవుతున్నాయి. ఆధునిక జీవనశైలిలో శారీరక కదలికలు లేకపోవడం, వ్యాయామాలు చేయకపోవడం, ఎక్కువ సేపు కూర్చునే ఉండటం వంటి అలవాట్లు గుండెపోటుకు గురయ్యే అవకాశాన్ని కల్పిస్తున్నాయి. చిన్నపిల్లల్లో ముఖ్యంగా మానసిక ఒత్తిడి, చదువుల ఒత్తిడి, ఉద్యోగాల పోటీ, ఆర్థిక సమస్యలు ప్రధాన కారణంగా ఉంటున్నాయి. యువతలో గుండెపోటుకు మద్యపానం, దూమపానం అధికంగా తీసుకోవడం వల్ల ఇబ్బందులు పడుతున్నారు. మదుమేహం కూడా గుండెపోటుకు కారణంగా వైద్యులు చెబుతున్నారు.

నివారణ మార్గాలు

నిపుణుల సూచనల ప్రకారం యువత జీవనశైలిలో మార్పులు చేసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది. రోజువారి వ్యాయామంతో పాటు తాజా పండ్లు, జ్యూస్‌లు, కూరగాయలు తీసుకోవడం వల్ల గుండెపోటు నుంచి రక్షణ పొందవచ్చు. దూమపానం, మద్యపానం పూర్తిగా మానేయడంతోపాటు వ్యాయామం, యోగా, ధ్యానం చేయాలి. 25 సంవత్సరాలు దాటిన ప్రతీ ఒక్కరు తప్పకుండా ఆరోగ్య పరీక్షలు చేసుకోవడం మంచిది. నిత్యం 30 నిమిషాల పాటు వ్యాయామం చేయాలని వైద్యులు సూచిస్తున్నారు.

విచ్ఛిన్నకర శక్తులతో ఉగ్ర కౌగిలి

(5వ పేజీ తరువాయి)

యువకులను తనబృందంలో చేర్చుకొని శిక్షణ ఇస్తున్నట్లు ఢిల్లీ పోలీసుల విచారణలో తేలింది. పోలీసుల విచారణలో యమన్ తనకు ఆయుధాలతో పాటు మందుగుండు సామాగ్రి తయారీలో నైపుణ్యం ఉన్నట్లు అంగీకరించాడు. జిల్లాలో ఉగ్రమూలాలు బయటపడగా ఇంకా ఎంత మందికి ఐసిస్ వంటి ఉగ్ర సంస్థలతో సంబంధాలు ఉన్నాయనే విషయంలో ఢిల్లీ స్పెషల్‌సెల్ ఆరా తీస్తున్నట్లు సమాచారం. ఇంకా ఢిల్లీ పోలీసుల కస్టడీలోనే యమన్ ఉన్నట్లు తెలుస్తోంది.



సీపీతో సమావేశమైన ఎంపీ అర్వింద్

కాంగ్రెస్ నాయకుల చేతిలో లా అండ్ ఆర్డర్

(5వ పేజీ తరువాయి)

పెడితే మసీద్‌పై ఫొటో పెట్టినట్లు భావించి పోలీసులు అరెస్టు చేసి రిమాండ్‌కు పంపారని అన్నారు. ఆ యువకుడు రాజస్థాన్‌కు చెందిన వాడని రాజస్థాన్‌కు పొమ్మంటున్నారని మరీ తర తరాలుగా బంగ్లాదేశ్, మయన్మార్, టర్కీ దేశాల నుంచి వచ్చిన ముస్లీంలను అక్కడికి పంపుదామా అని కాంగ్రెస్ నాయకులు జవాబు చెప్పాలని అన్నారు. నవీపేటలో ముస్లీం నాయకులు బైక్ ర్యాలీ తీశారని వారిపై కూడా కేసులు నమోదు చేయాలన్నారు. కాంగ్రెస్ పార్టీ చేస్తున్న ఓటు బ్యాంకు రాజకీయాలతో సమాజంలో చీలికలు వస్తున్నాయని అన్నారు. హిందూ, ముస్లీంల విషాయానికి వస్తే గంగ జమున తహజీబ్ అంటూ ఉపన్యాసాలు ఇచ్చే కాంగ్రెస్ నాయకులు హిందువుల విషయం వచ్చే సరికి గంగా జమున నదులు ఎండిపోతాయని ఆయన ఎద్దేవా చేశారు. బోధన్‌లో దొరికిన యువకుడితో పాటు ఇతరులను ప్రశ్నిస్తే ఎన్‌జీవో ముసుగులో లవ్ జిహాద్‌ను ప్రేరేపించేలా కార్యక్రమాలు నిర్వహిస్తామని తేలిందని ఇది ఆందోళనకరమని విచారం వ్యక్తం చేశారు. న్నారు. శాంతిభద్రతల పరిరక్షణ విషయంలో పోలీస్ శాఖ కఠినంగా వ్యవహరించాలని ఏ విషయంలో రాజీ పడవద్దని కోరారు. జిల్లాలో ఉగ్రవాద చర్యలను అరికట్టాలని సీపీ సాయిచైతన్యను కోరినట్లు అర్వింద్ తెలిపారు.

సినిమా గైడ్

దేవి	: లిటిల్ హార్ట్స్ (11.15, 2.15, 6.15, 9.15)
విజయ్	: మిరాయి (11.15, 2.15, 6.15, 9.15)
నటరాజ్	: కొత్త లోక (11.15, 2.15, 6.15, 9.15)
లలితామహల్	: కిష్కింధపూరి (11.15, 2.15, 6.15, 9.15)

ఉషాప్రసాద్ మల్టీప్లెక్స్

స్క్రీన్-1	: మిరాయి (11.00, 10.30) :కిష్కింధపూరి (1.55,7.30)
	: డెమన్ స్లేయర్ (ఇంగ్లీష్)(4.30)
స్క్రీన్-2	: లిటిల్ హార్ట్స్ (11.00) : మిరాయి (1.30,4.30)
	: కొత్తలోక (7.30) : డెమన్ స్లయర్ (ఇంగ్లీష్)(10.30)
స్క్రీన్-3	: డెమన్ స్లయర్ (ఇంగ్లీష్)(10.30)
	: కొత్తలోక (1.30) : లిటిల్ హార్ట్స్ (4.30,10.30)
	: మిరాయి(7.30)

పీవీఆర్ మల్టీప్లెక్స్ (వేణుమాల్)

స్క్రీన్-1	: లిటిల్ హార్ట్స్ (10.20, 1.05)
	: మిరాయి (3.50, 7.15, 10.40)
స్క్రీన్-2	: మిరాయి (10.00, 1.25)
	: డెమన్ స్లయర్ (ఇంగ్లీష్) (4.50)
	: లిటిల్ హార్ట్స్ (8.05, 10.50)
స్క్రీన్-3	: డెమన్ స్లయర్ (ఇంగ్లీష్) (10.10, 1.25, 7.25)
	: కిష్కింధపూరి (4.40, 10.40)
స్క్రీన్-4	: కిష్కింధపూరి (10.50)
	: ది కంజూరింగ్ లాస్ట్ రైట్స్ (ఇంగ్లీష్) (1.35, 7.35)
	: కొత్తలోక (4.30, 10.30)



బిస్కెట్ (10 గ్రా.)	ఆర్నమెంట్(10 గ్రా.)	వెండి(10 గ్రా.)
రూ.1,14,500	రూ.1,05,700	రూ.1350

రకం	లైవ్	విత్‌స్కిన్	స్కిన్‌లెస్
సుగుణ (కిలో)	రూ.170	రూ.260	రూ. 280
వెన్‌కాబ్(కిలో)	రూ.175	రూ.265	రూ. 285

